AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 132 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 21-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





ఇప్పటిదాకా న్యూస్ రీల్, అసలు సినిమా ముందుంది




భారత్-పాక్ యుద్ధంలో మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు.. స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

## ఎవరూ తప్పించుకోలేరు'



ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడులను ప్రధాని నెతన్యాహు తీవ్రంగా తప్పుపట్టారు.

ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడులను ప్రధాని నెతన్యాహు తీవ్రంగా తప్పుపట్టారు. మిగతా 2లో

## పావెల్ డ్యూరోవ్ భారీ ఆస్తి పంపకం నిర్ణయం

- 100 మందికి పైగా పిల్లలకు 13.9 బిలియన్ల డాలర్ల సంపద
- స్పెర్మ్ దానం ద్వారా జన్మించిన పిల్లలకూ సమాన హక్కులు
- పిల్లలకు 30 ఏళ్ల తర్వాతే ఆస్తి అందుబాటులోకి వస్తుందని వెల్లడి



ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ డ్యూరోవ్ మిగతా 2లో

## మధ్యవర్తిత్వానికి సిద్ధం: పుతిన్

ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఘర్షణకు తెరదించడానికి వీలుగా మధ్యవర్తిత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రష్యా అధినేత పుతిన్ చెప్పారు.



మాస్కో: ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఘర్షణకు తెరదించడానికి వీలుగా మధ్యవర్తిత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మిగతా 2లో

### విధులకు గైర్హాజరైన ఏఎన్ఎంలపై

## చర్యలు తీసుకోండి




- విధులకు గైర్హాజరైన ఏఎన్ఎం లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు .
- అధికారులతో కలిసి చింతల్ బస్తీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , యునాని ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
- సిబ్బంది హాజరు వివరాలు , మెడికల్ స్టోర్ లో మందుల నిల్వ, క్యాడర్ స్ట్రెంత్, డాక్టర్ల పనితీరును పరిశీలించారు

### హైదరాబాద్ మెట్రో విస్తరణకు

# అనుమతివ్వండి

- కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-IIకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
- అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-II అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు.
- ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో వారి నివాసంలో సమావేశమయ్యారు.
- రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.
- మెట్రో ఫేజ్-II సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు
- పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు DPR సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-II ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.
- వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు.

**76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్-2 ప్రతిపాదన**

**రోడ్లపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది**

**రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం**

**సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ**

**హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి**



హైదరాబాద్ మెట్రో ఫేజ్-IIకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-II అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో వారి నివాసంలో సమావేశమయ్యారు. రూ. 24,269 కోట్ల విలువైన మిగతా 2లో

### కాళేశ్వరం కమిషన్ల విషయంలో తన పై

## బురద చల్లడం సరికాదు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, కమీషన్ల విషయంలో వస్తున్న ఆరోపణలు తన పై బురద చల్లడం సరికాదని తన పై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, కమీషన్ల విషయంలో వస్తున్న ఆరోపణలు తన పై బురద చల్లడం సరికాదని తన పై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు.సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే అంశం పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, అప్పటి మంత్రివర్గ మిగతా 2లో

### మోదీ పర్యటనకు ముందు ఏపీలో ఏదో జరుగుతోందనే

## దుష్ప్రచారం చేయాలని యత్నించారు



- జగన్ ను ప్రజలు అపరిచితుడిగా చూస్తున్నారన్న భానుప్రకాశ్ రెడ్డి
- ఢిల్లీలో రచ్చ చేసి ఏం సాధించారని ఎద్దేవా
- రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన ఘనత జగన్ దేనని విమర్శ

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

### "రప్ప రప్ప" అంటున్నారు తప్ప అడిగిన వాటికి

# వివరణ ఇవ్వలేదు

**జగన్ ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు**

- రాష్ట్రంలో అన్యాయాలు, దోపిడీపై జగన్ సుదీర్ఘ ప్రెస్ మీట్ పెట్టారని వెల్లడి
- సినిమా డైలాగ్ అంశంతో అసలు విషయాలు పక్కదారి పట్టిస్తున్నారని విమర్శ
- ఆర్థిక మంత్రి కూడా 'రప్ప రప్ప' అంటూ మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్య
- కూటమి వద్ద సమాధానాలు లేవనేది స్పష్టమవుతోందని పేర్కొన్న శ్యామల




మాజీ ముఖ్యమంత్రి జగన్ లేవనెత్తిన కీలక అంశాలపై కూటమి ప్రభుత్వం సమాధానం మిగతా 2లో

### జగన్ కు మతిభ్రమించింది...

## ఎర్రగడ్డలో చేర్పించాలేమో!

**చంద్రబాబు పాలన ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతోంది**

- మాజీ సీఎం జగన్‌పై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్రస్థాయిలో ధ్వజం
- ప్రజాతీర్పుతో జగన్‌కు మతిభ్రమించిందని, పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శ
- రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు జగన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపణ
- జగన్ తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక



వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే మిగతా 2లో

## జగన్ నేర స్వభావి




- యువతను రెచ్చగొట్టి నేరాల వైపు ప్రోత్సహించారని ధ్వజం
- యువతను పక్కదారి పట్టించారని మండిపాటు
- టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని వ్యాఖ్య మిగతా 2లో

### చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో

# జైల్లో ఉంటారు

- సాక్ష్యాలుంటే జగన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ
- మద్యం, వివేకా హత్య కేసుల్లో జగన్ ప్రమాణం చేస్తారా అని సవాల్
- ప్రధాని మోదీతో భేటీపై తొలిసారి పెదవి విప్పిన మంత్రి నారా లోకేశ్
- సూపర్ సిక్స్ హామీల అమలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం
- మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**టీడీపీ ప్రభుత్వానికి కక్ష సాధింపు ఉద్దేశం లేదు**

**నాన్న పొద్దున్నే నిద్రలేపితే తిట్టుకున్నా...**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. మద్యం కుంభకోణంలో జగన్‌కు ఒక్క పైసా కూడా ముట్టలేదని దేవుడిపై ప్రమాణం చేయగలరా అని బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎవరిపైనా కక్ష సాధింపు మిగతా 2లో




### దురదృష్టవశాత్తు ఇద్దరు చనిపోతే..

## రాజకీయం చేస్తారా



మాజీ సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో పల్నాడు జిల్లా రెంటపాళ్లలో ఇద్దరు చనిపోయిన విషయం తెలిసిందే.అయితే ఈ మరణాలపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలకు వైసీపీ మాజీ మంత్రి విడదల రజిని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మిగతా 2లో

## ఎవరూ తప్పించుకోలేరు'

తాము అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుంటే..వాళ్లు మాత్రం అమాయకులే లక్ష్యంగా ఆసుపత్రులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. వీటికి ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల నుంచి ఎవరికీ మినహాయింపు లేదన్న ఆయన.. ఇరాన్ సుప్రీం లీడర్ కూడా తమ లక్ష్యం కావొచ్చనే సంకేతాలు ఇచ్చారు."మా దాడుల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. మాటలతో కాదు చేతల్లో చూపిస్తాం. యుద్ధం సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి కాబట్టి మీడియా ముందు అన్ని వివరాలు వెల్లడించలేం" అని నెతన్యాహు పేర్కొన్నారు. ఇరాన్ దాడి చేసిన బీర్షెబాలోని సొరోకా ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని మీడియాతో ఇలా మాట్లాడారు.అణు కార్యక్రమం, క్షిపణి నిల్వల నుంచి తమ దేశాన్ని రక్షించుకునేందుకు ఇరాన్‌పై దాడులు చేస్తున్నామని నెతన్యాహు స్పష్టం చేశారు.

## పావెల్ డ్యూరోవ్ భారీ ఆస్తి పంపకం నిర్ణయం

తన భారీ సంపదకు సంబంధించి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన వీర్యదానం ద్వారా జన్మించిన 100 మందికిపైగా పిల్లలు సహా తన వారసులకు 13.9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.16 లక్షల కోట్లు) సంపదను పంచనున్నట్లు ప్రకటించారు. ఫ్రాన్స్‌కు చెందిన 'లీ పాయింట్' మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు.ఫోర్బ్స్ కథనం ప్రకారం.. 40 ఏళ్ల ఈ టెక్ కుబేరుడు ముగ్గురు భాగస్వాముల ద్వారా కలిగిన ఆరుగురు పిల్లలతో పాటు, గత 15 ఏళ్లుగా స్పెర్మ్ దానం ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలకు తండ్రయ్యాడు. ఈ నేపథ్యంలో తన సంపదను పంచుతూ ఇటీవలే వీలునామా రాసినట్టు తెలిపారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ఆయన సంపద విలువ 13.9 బిలియన్ డాలర్లుగా ఉంది."నా పిల్లల విషయంలో నేను ఎలాంటి తేడా చూపించను. సహజంగా జన్మించినవారు, స్పెర్మ్ దానం ద్వారా జన్మించినవారు అందరూ నా పిల్లలే. వారందరికీ సమాన హక్కులు ఉంటాయి. నా మరణం తర్వాత వారు గొడవ పడకూడదన్నదే నా కోరిక" అని డ్యూరోవ్ 'లీ పాయింట్' మ్యాగజైన్‌కు వివరించారు.అయితే, ఈ ఆస్తి తన పిల్లలకు వెంటనే దక్కదని, మరో 30 ఏళ్ల తర్వాతే వారికి అందుబాటులోకి వస్తుందని డ్యూరోవ్ స్పష్టం చేశారు.

## మధ్యవర్తిత్వానికి సిద్ధం: పుతిన్

రష్యా అధినేత పుతిన్ చెప్పారు. ఇజ్రాయెల్ భద్రతకు హామీ ఇస్తూ శాంతియుత ప్రయోజనాల కోసం ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగించేలా ఒక స్పష్టమైన ఒప్పందానికి రావడానికి అవసరమైన చర్చలకు సహకరిస్తానని తెలిపారు. ఆయన గురువారం అంతర్జాతీయ వార్తా సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. ఇజ్రాయెల్ఇరాన్ ఘర్షణ నిజంగా చాలా సంక్లిష్టమైన అంశమని పేర్కొన్నారు. అయినప్పటికీ దీనికి పరిష్కార మార్గం కనిపెట్టవచ్చని స్పష్టంచేశారు. ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీని ఇజ్రాయెల్ హత్య చేస్తే రష్యా ఎలా స్పందిస్తుందని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, దానిపై మాట్లాడడం తనకు ఇష్టం లేదన్నారు. ఖమేనీ హత్య జరుగుతుందని అనుకోవడం లేదని పుతిన్ ఉద్ఘాటించారు. మరోవైపు పుతిన్ ప్రతిపాదన పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘాటుగా స్పందించారు.

## విధులకు గైర్హాజరైన ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోండి

విధులకు గైర్హాజరైన ఏఎన్ఎం లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు .ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి చింతల్ బస్తీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , యునాని ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు వివరాలు , మెడికల్ స్టోర్ లో మందుల నిల్వ, క్యాడర్ స్ట్రెంత్, డాక్టర్ల పనితీరును పరిశీలించారు .కొంతమంది ఏఎన్ఎంలు క్షేత్ర స్థాయిలో ఉన్నట్లు తెలుసుకుని వారికి ఫోన్ చేసి ఎక్కడున్నారు ? ఏ వీధిలో వైద్య సేవలు అందిస్తున్నారు? ఆ ఆ ఇంటి యజమానితో మాట్లాడించాలని అన్నారు. వారు సత్వరమే స్పందించి ఇంటి యజమానితో మంత్రి మాట్లాడించడంతో మంత్రి వారితో మాట్లాడుతూ వైద్య సేవలు సరిగా అందిస్తున్నారా ? మందులు ఇస్తున్నారా ? ఏఎన్ఎంలు సరిగా విధులు నిర్వహిస్తున్నారా ? అని అడిగి నివృత్తి చేసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని అన్నారు

## మోదీ పర్యటనకు ముందు ఏపీలో ఏదో జరుగుతోందనే దుష్ప్రచారం చేయాలని యత్నించారు

"జగన్ బయటకు రావాలంటే ఒక శవం లేవాలి... వస్తే రెండు శవాలు లేవాలి" అన్నట్లుగా పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకులు గొడ్డలిపోటును గుండెపోటుగా మార్చడంలో ఆరితేరారని, ఇక వారి మిగిలిన జీవితం కొబ్బరిబోండాలు కొట్టుకోవడానికి, పరోటా పిండి కలుపుకోవడానికే సరిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు.ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి అయ్యుండి, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందన్న ప్రచారంతో ఏదో జరిగిపోతోందని చూపించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని భానుప్రకాశ్ రెడ్డి మండిపడ్డారు.

## జగన్ నేర స్వభావి

మాజీ ముఖ్యమంత్రి జగన్ పై పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఒక నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తి అని ఆయన విమర్శించారు. క్రిమినల్ ముఖ్యమంత్రికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ముఖ్యమంత్రికి మధ్య తేడాను ప్రజలు జగన్, చంద్రబాబుల పాలనను చూసి తెలుసుకోవచ్చని ధూళిపాళ్ల అన్నారు.యువతను తప్పుదోవ పట్టించి, వారిని నేర కార్యకలాపాల వైపు ఉసిగొల్పుతున్నారని జగన్‌పై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పోలీసు యంత్రాంగంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేయించారని ఆరోపించారు.

## దురదృష్టవశాత్తు ఇద్దరు చనిపోతే.. రాజకీయం చేస్తారా

మాజీ సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో పల్నాడు జిల్లా రెంటపాళ్లలో ఇద్దరు చనిపోయిన విషయం తెలిసిందే. అయితే ఈ మరణాలపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలకు వైసీపీ మాజీ మంత్రి విడదల రజిని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.జగన్ పర్యటనలో ఇద్దరు దురదృష్టవశాత్తు చనిపోతే వారిపైనా రాజకీయాలు చేస్తారా అంటూ ఆమె మండిపడ్డారు. ఆ ఘటనలను వివాదస్పదంగా మార్చేందుకు కూటమి నాయకులు శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారని రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ కాన్వాయ్ తగిలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయారని టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని రజిని వ్యాఖ్యానించారు. సత్తెనపల్లిలో ఓ యువకుడు సొమ్మసిల్లిపడిపోయి చికిత్స పొందుతూ ఆస్పత్రిలో చనిపోయారని తెలిసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించామని తెలిపారు.

## భారత్-పాక్ యుద్ధంలో మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు.. స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

భారత్, పాకిస్థాన్ మధ్య తాను యుద్ధాన్ని నివారించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ వి.పి. మాలిక్ ఖండించారు. అమెరికా ఒక ప్రపంచ శక్తి అని, ప్రపంచవ్యాప్తంగా తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రతీ సంఘర్షణను నిశితంగా పరిశీలిస్తుందని ఆయన అన్నారు. 1998లో భారత్, పాక్ అణుశక్తి దేశాలుగా మారినప్పటి నుంచి దక్షిణ ఆసియాలోని పరిస్థితులను అమెరికా మరింత నిశితంగా గమనిస్తోందని తెలిపారు.కార్గిల్ యుద్ధ సమయంలో, ఆపరేషన్ పరాక్రమ్, ముంబై 26/11 దాడుల సమయంలో కూడా యుద్ధాన్ని ఆపడానికి లేదా నివారించడానికి అమెరికా ఇరు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపిందని జనరల్ మాలిక్ గుర్తుచేశారు. కార్గిల్ యుద్ధం అప్పుడు పాకిస్థాన్ ప్రధాని వాషింగ్టన్ వెళ్లినప్పుడు, అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ నియంత్రణ రేఖకు ఇవతల ఉన్న పాక్ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చారని, పాకిస్థాన్ దానికి అంగీకరించిందని ఆయన వివరించారు.అయితే, ప్రతీసారి భారత్ తన రాజకీయ లక్ష్యాలను అనుసరించిందని, లక్ష్యం నెరవేరిన తర్వాతే పాకిస్థాన్ ప్రత్యక్ష కాల్పుల విరమణ అభ్యర్థనను అంగీకరించిందని స్పష్టం చేశారు. 1971 నుంచి భారత్ ఎప్పుడూ బయటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదని, ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవమని జనరల్ మాలిక్ తెలిపారు.

## ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో ప్రజలు చూసింది కేవలం ఒక న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మొదలు కాలేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా వాటిని సమర్థవంతంగా నిర్వర్తించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, నితిన్ గడ్కరీ తన భవిష్యత్ ప్రణాళికలు, పార్టీలో తన స్థానం గురించి పంచుకున్నారు. "ఇప్పటివరకు మీరు చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించాలి అనే విషయాలను పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ నాకు ఏ బాధ్యత అప్పగించినా దాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తాను" అని గడ్కరీ తెలిపారు.ఇటీవల తాను రోడ్ల నిర్మాణ పనుల కంటే వ్యవసాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత 11 ఏళ్ల మోదీ పాలన గురించి ప్రస్తావిస్తూ, విదర్భ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కృషి చేయాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని గడ్కరీ అన్నారు. దేశంలో తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలోని తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు."దేశ జనాభానే దీనికి ప్రధాన కారణం.

# హైదరాబాద్ మెట్రో విస్తరణకు అనుమతివ్వండి

ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో ఫేజ్-×× సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు ణూ= సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-×× ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్.రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం కేంద్ర మంత్రిని కోరారు.వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు. సుమారు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో ప్రయాణం వేగవంతం కావడమే కాకుండా, రోడ్లపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, తద్వారా సుస్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధి శాఖ చేసిన సూచనల మేరకు మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన మార్పులు చేర్పులతో కూడిన సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఇప్పటికే సమర్పించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రెండో దశ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఇతర శాఖల నుంచి కూడా అనుమతులు త్వరితగతిన ఇప్పించాలని ఆయన కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో మెట్రో విస్తరణ ఆవశ్యకత, ప్రయోజనాలపై సమగ్ర చర్చ జరిగినట్లు సమాచారం.'ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని కృష్ణా బేసిన్‌లో నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదన దశలోని ప్రాజెక్టులకు వెయ్యి టీఎంసీలకి మించి నీళ్లు అవసరం. ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. నీటి లభ్యత ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాలు చర్చించుకుని నీళ్లను వాడుకోవాలని 2016 సెప్టెంబర్ 21న అప్పటి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఉమాభారతి అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రతిపాదించారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని కనిపెట్టింది కేసీఆరే. ఆ నీటి వినియోగంపై నిర్ణయం తీసుకోవాలని సూచించింది ఆయనే. కేసీఆర్ సూచన నుంచే గోదావరి%-%బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినట్స్‌లో కేసీఆర్ చేసిన సూచనలను రికార్డు చేశారని, ఆ మినట్స్ కాపీని ఎంపీలందరికీ అందజేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న గోదావరి%-%బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నికర జలాల వినియోగం పూర్తి కాకముందే మిగులు జలాల లభ్యతను ఎలా తేల్చుతారంటూ బీజేపీ ఎంపీ రఘునందర్‌రావు అడిగిన ప్రశ్నకు సీఎం బదులిస్తూ కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు.

గోదావరి జలాల తరలింపే ఆ భేటీల లక్ష్యం

'చంద్రబాబు, కేసీఆర్ మధ్య సమస్యలు రావడంతో 2016 తర్వాత 3 వేల టీఎంసీల మిగులు జలాల అంశం మరుగున పడిపోయింది. ఆ తర్వాత 2019 ఆగస్టులో నాటి ఏపీ సీఎం జగన్‌తో ప్రగతిభవన్‌లో నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ సమావేశమై మళ్లీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం అని ఆ సమావేశంలో కేసీఆర్ అన్నారు. కేసీఆర్, జగన్‌లు ప్రగతిభవన్‌లో నాలుగుసార్లు సమావేశమై గోదావరి జలాలను రాయలసీమకు తరలించుకోవడంపై చర్చలు జరిపారు. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా బేసిన్లకు తరలించడమే నాటి సమావేశాల లక్ష్యం. ఈ నేపథ్యంలోనే బనకచర్ల ప్రాజెక్టును ప్రస్తుతం ఏపీ చేపట్టింది. 400 టీఎంసీలను రాయలసీమకు తరలించాలని అప్పట్లో కేసీఆర్, జగన్ మాట్లాడుకున్నారు. అందులో భాగంగానే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా నేరుగా 200 టీఎంసీలు, పరోక్షంగా 100 టీఎంసీలు కలిపి 300 టీఎంసీలను తరలిస్తామంటూ ఏపీ తాజాగా ప్రతిపాదించింది..' అని రేవంత్ చెప్పారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపునకు పెద్దన్నగా సహకరిస్తా అని నాడు కేసీఆర్ హామీ ఇచ్చినట్టు పత్రికల్లో వచ్చిన వార్తలను సీఎం రేవంత్ రెడ్డి చదివి వినిపించారు.

# చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు

చర్యలు ఉండవని చెబుతూనే, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మద్యం వ్యాపారంలో ఒక్క పైసా కూడా తినలేదని జగన్ దేవుడి మీద ప్రమాణం చేయాలి. ఇదే నా సవాల్. గతంలో వివేకా హత్య కేసులో మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని నేను ప్రమాణం చేస్తానని, మీరు కూడా రావాలని అలిపిరిలో సవాలు విసిరితే జగన్ పారిపోయారు" అని గుర్తుచేశారు. చంద్రబాబు నిజంగా కక్ష సాధించాలనుకుంటే రెండు నిమిషాలు పట్టదని, కానీ తాము విధానాల ప్రకారమే వెళ్తామని, ప్రజలు తమను గెలిపించింది పరిపాలించడానికి, సంక్షేమం, అభివృద్ధి చేయడానికి తప్పితే కక్షసాధింపులతో ఎవరినో జైల్లో పెట్టడానికి కాదని స్పష్టం చేశారు. అయితే, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, సాక్ష్యాధారాల ప్రకారమే ముందుకు వెళ్తామని హెచ్చరించారు. మద్యం కేసులో త్వరలో ఛార్జిషీట్ దాఖలు చేస్తారని, మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొనడం జగన్ ప్రభుత్వ హయాంలోని వ్యవహారాలపై దర్యాప్తు ముమ్మరం కానుందనడానికి సంకేతంగా కనిపిస్తోంది.

కక్ష సాధింపులు లేవు.. కానీ చట్టం నుంచి తప్పించుకోలేరు

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు చేపట్టదని లోకేశ్ పునరుద్ఘాటించారు. "మమ్మల్ని ప్రజలు గెలిపించింది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడానికి. అంతేకానీ, కక్ష సాధింపులతో సమయం వృథా చేసుకోం" అని అన్నారు. అయితే, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను, చట్ట ఉల్లంఘనలను మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. "చట్టం తనపని తాను చేస్తుంది. సాక్ష్యాధారాలు ఉంటే ఎవరైనా చట్టం ముందు సమానులే" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

ప్రధానితో భేటీ - యువతకు దిశానిర్దేశం

ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీ గురించి లోకేశ్ తొలిసారి ప్రస్తావించారు. ఆ భేటీని 'అన్‌బిలీవబుల్'గా అభివర్ణించారు. మోదీ తన 25 ఏళ్ల రాజకీయ జీవితానుభవాలను తనతో పంచుకున్నారని తెలిపారు. "నాన్న నీడ నుంచి బయటకురా, కష్టపడు. భవిష్యత్తు యువకులదే, కష్టపడి ఎదగాలి" అని మోదీ తనకు సూచించినట్టు లోకేశ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెడతామని లోకేశ్ స్పష్టం చేశారు. "తల్లికి వందనం కార్యక్రమం దాదాపు 95 శాతం పూర్తయింది. జులై 5 కల్లా మిగిలిన సమస్యలు పరిష్కరించి 100 శాతం పూర్తి చేస్తాం. సూపర్‌సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తాం" అని వివరించారు. జులై చివరి నాటికి విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, అదే రోజు శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు రూ. 2000 కోట్లు క్లియర్ చేశామని, కార్యకర్తలపై గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.విశాఖలో 'యోగా డే' కు సర్వంసిద్ధమైంది. ఈ కార్యక్రమం కోసం ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా కూటమి ప్రభుత్వ నాయకులంతా విశాఖకు చేరుకున్నారు.విశాఖ డక్ యార్డు లో మోడీ బసకు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన అక్కడకు చేరుకున్నారు.అయితే అంతకుముందు విశాఖలో 25 వేల మంది విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేశారు. ఈకార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ ఆసక్తికర విషయాన్ని గుర్తు చేశారు. చిన్నప్పుడు తాను నిద్రపోతుండగా పొద్దునే తన తండ్రి చంద్రబాబు నాయుడు నిద్ర లేపారని, ఆ సమయంలో తాను తిట్టుకున్నానని తెలిపారు. పొద్దున్నే నిద్రలేపడమేంటోనని అసహనం వ్యక్తం చేసుకునే వాడినని చెప్పారు. అలా తనతో చంద్రబాబు యోగా నేర్పించారని చెప్పారు. కానీ ఆనాడు తనకు నేర్పిన క్రమశిక్షణ, పట్టుదలతోనే తాను ఈ స్థాయికి వచ్చానని లోకేశ్ తెలిపారు. అదే క్రమ శిక్షణ, పట్టుదల విద్యార్థులందరిలో ఉందని, ఆ విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఏ ఆశయంతోనైతే ముందుకు వెళ్లాలనుకుండే దాని కోసమే పని చేయాలని సూచించారు.

# కాళేశ్వరం కమిషన్ల విషయంలో తన పై బురద చల్లడం సరికాదు

ఉపసంఘంలో తనతో పాటు మరో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారికి కూడా అన్ని వాస్తవాలు తెలుసని అన్నారు. అదేవిధంగా బనకచర్ల పై ఆనాడే తాను మాట్లాడానని ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో కొట్లాడిందే తానని తెలిపారు. కాళేశ్వరం కమషన్ విచారణ త్వరగా పూర్తి చేస్తారన్న నమ్మకం తనకు లేదని, విచారణ రిపోర్ట్ సరైన సమయంలో ఇస్తారనే నమ్మకం కూడా లేదన్నారు.ఈ విషయంలో వెంటనే సీబీఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్ముంటే విచారణ ముగిసిన అనంతరం వచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాళేశ్వరం కేసీఆర్ నిర్మించింది కాదని జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేశారని అందులో 3 బ్యారేజీలు మాత్రమే కొత్తగా నిర్మించారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఓట్లు వేసిన ప్రజల మీదనే దౌర్జన్యం చేసే అన్యాయానికి ఒడిగట్టాడని, అందులో మొదటిది హైడ్రా అని, హైడ్రా పేరిట సమాజాన్ని ఉద్ధరిస్తానని చెప్పి అనేక పేద ప్రజల ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేశారని, పేద ప్రజలు ఏడ్చినా కూడా ఈ ప్రభుత్వానికి కనికరం రాలేదన్నారు. ప్రభుత్వం ప్రజల కన్నీళ్లు తుడుస్తుంది కానీ ఈ ప్రభుత్వం కన్నీరు పెట్టించిందని ఆరోపించారు. ప్రభుత్వం పేదలకు భూములు పంచిస్తుంది కానీ ఈ ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్నారు.మూసి ప్రక్షాళన పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కాలనీలను కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు రామంతపూర్, ఉప్పల్, ఎల్బీనగర్, చైతన్యపురి ప్రాంతాల్లో మూసికి అటు ఇటు ఉన్న ప్రజలకు అండగా నిలబడి వారికి ధైర్యాన్ని ఇచ్చి కాపాడుకున్నామన్నారు. ఇకపోతే కంటోన్మెంట్ నియోజకవర్గం కేంద్రం పరిధిలో ఉందని, అభివృద్ధికి ఇక్కడ నిధులకు కొరత లేదన్నారు. రోడ్లు వేయడానికి అవసరమైన భూములు ఇవ్వడానికి రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. ఆ భూమికి ఇచ్చే నష్టపరిహారం 300కోట్లు కూడా కంటోన్మెంట్ కే ఇస్తుందని, కంపాషినేట్ పోస్ట్ లలో ఉన్న 5 శాతం నిబంధన ఎత్తివేసి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు.ఈనెల 22న 11 సంవత్సరాల బీజేపీ పాలన పై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, ఓబీసీసెల్ మోర్చ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, అసెంబ్లి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి లు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు భానుక మల్లికార్జున్, బీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "రప్ప రప్ప" అంటున్నారు తప్ప అడిగిన వాటికి వివరణ ఇవ్వలేదు

చెప్పకుండా, ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలపై, అలాగే కూటమి ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేస్తోందో వివరిస్తూ, రాష్ట్ర అప్పుల వివరాలను లెక్కలతో సహా గురువారం నాడు జగన్ దాదాపు రెండు గంటల పాటు వీడియోల రూపంలో ప్రజలకు వివరించారని ఆమె గుర్తు చేశారు.అయితే, జగన్ ప్రస్తావించిన అసలు సమస్యలకు సమాధానం చెప్పకుండా, ప్రెస్ మీట్ చివర్లో ఒక విలేకరి అడిగిన సినిమా డైలాగ్‌కు సంబంధించిన ప్రశ్నకు జగన్ ఇచ్చిన సమాధానాన్ని పట్టుకుని కూటమి ప్రభుత్వ నాయకులు దాన్ని అతిగా ప్రచారం చేస్తున్నారని శ్యామల విమర్శించారు. జగన్ అడిగిన ప్రధాన ప్రశ్నలకు మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వలేదని ఆమె అన్నారు.ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ, జగన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత తనపై ఉన్నప్పటికీ, వాటిని ప్రస్తావించకుండా ఆయన కూడా 'రప్ప రప్ప' అంటూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని శ్యామల వ్యాఖ్యానించారు. దీన్నిబట్టి చూస్తే, జగన్ అడిగిన ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేవనే విషయం స్పష్టమవుతోందని, రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తీరును ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని యాంకర్ శ్యామల తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ అధికార ప్రతినిధి, ప్రముఖ యాంకర్ శ్యామల తాజాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పవన్ కల్యాణ్ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, బాలకృష్ణ తన నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు.శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న శ్యామల, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీరుపై తన నిరసనను వినూత్నంగా తెలిపారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?" అని రాసి ఉన్న ప్లకార్డును ఆమె ప్రదర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అంశాలపై గళమెత్తిన పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్యకు రావడం లేదని శ్యామల విమర్శించారు. ఆయన ఎక్కడున్నారో చెప్పాలంటూ నిలదీశారు. ఈ వ్యాఖ్యలు, ప్లకార్డు ప్రదర్శన ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి. బాలకృష్ణపైనా శ్యామల ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలో కూటమి నాయకులది గెలుపు కానే కాదు.. అదంతా మాయ" అని ఆమె అన్నారు. హిందూపురంలోని ఒక పోలింగ్ కేంద్రంలో వైసీపీకి కేవలం ఒక్క ఓటు మాత్రమే రావడం బాలకృష్ణ గెలుపు ఎంత కృత్రిమమో తెలియజేస్తోందని ఆమె ఆరోపించారు. "బాలకృష్ణది అసలు గెలుపే కాదు" అని శ్యామల స్పష్టం చేశారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ హిందూపురంలో అభివృద్ధి మాత్రం జరగలేదని ఆమె దుయ్యబట్టారు. "హిందూపూర్‌లో డిగ్రీ కళాశాల కేవలం బోర్డుకే పరిమితమైంది, క్లాసులు జరిగే పరిస్థితి లేదు" అని తెలిపారు. బాలకృష్ణ ఎక్కువగా సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉంటూ, ఆరు నెలలకు ఒకసారి మాత్రమే హిందూపురం వస్తారని, నియోజకవర్గ సమస్యలను పట్టించుకోరని శ్యామల ఆరోపించారు.55వ జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను "బబ్బర్ షేర్ (గంభీరమైన సింహాలు), షేర్నీ (ఆడ సింహాలు)" అంటూ వారిలో నూతనోత్సాహం నింపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగన్ కు మతిభ్రమించింది... ఎర్రగడ్డలో చేర్పించాలేమో!

గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓటమి తర్వాత మతి భ్రమించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. "ఖబడ్దార్ జగన్ రెడ్డీ... పొట్టేలు తలలు నరికినట్లు ఎవరి తలలు నరుకుతావు?" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ప్రజలిచ్చిన తీర్పుతో మతి భ్రమించి ప్యాలెస్‌లో టీవీలు పగలగొట్టుకుంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడతారా?" అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.గత ఐదేళ్లు నియంతలా పరిపాలించిన జగన్ రెడ్డి, ఓటమి తర్వాత కూడా ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని గోరంట్ల ఆరోపించారు. "అధికారం కోల్పోవడంతో జగన్‌కు మతి భ్రమించినట్లుంది. ఎర్రగడ్డలోనో, విశాఖ మానసిక ఆస్పత్రిలోనో చికిత్స చేయించాల్సి ఉంది," అని ఆయన వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా కేవలం కుట్ర రాజకీయాలకు తెరలేపి పర్యటనలు చేస్తున్నారని, రౌడీ మూకలను, గంజాయి బ్యాచ్‌లను వెనకేసుకొస్తున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడకముందు జరిగిన ఘటనలను ప్రస్తుత ప్రభుత్వానికి అంటగట్టాలని జగన్ ప్రయత్నిస్తున్నారని బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. "మీ పర్యటనలో మీ వాళ్ళే ఇద్దరు చనిపోతే కనీసం పరామర్శించడానికి కూడా వెళ్లలేదు, నువ్వా మాట్లాడేది?" అని నిలదీశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని జగన్ కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. తన సొంత బాబాయ్ హత్య కేసును మాఫీ చేయించుకోవడానికి జగన్ పడుతున్న తిప్పలు అందరూ చూస్తున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో జగన్ రైతులను, యువతను మోసం చేశారని గోరంట్ల విమర్శించారు. "రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదు, కొన్న ధాన్యానికి డబ్బులివ్వలేదు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం ముసుగులో అప్పులు తెచ్చి దోచుకోవడం తప్ప జగన్ చేసిందేమీ లేదు," అని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళ్తోందని, తాము చెప్పినవన్నీ అమలు చేస్తున్నామని తెలిపారు. "తల్లికి వందనం ఇచ్చాం, పింఛన్ ఇచ్చాం. రైతులను ఆదుకుంటున్నాం, ధాన్యం కొన్న వెంటనే డబ్బులు ఇస్తున్నాం," అని వివరించారు.జగన్ రెడ్డి తన కపట నాటకాలు కట్టిపెట్టాలని గోరంట్ల హితవు పలికారు. "చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నారు కాబట్టే జగన్ బయట తిరుగుతున్నాడు. దీన్ని అలుసుగా తీసుకుంటే జగన్ రెడ్డి రోడ్డెక్కే పరిస్థితి ఉండదు," అని హెచ్చరించారు. "మేము రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలన చేస్తున్నాం. మా ఓపిక నశించి మా కార్యకర్తలు తిరగబడితే వైసీపీ మూకల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి," అని అన్నారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కుదరదని స్పష్టం చేశారు. అరాచకాలు కొనసాగిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, అప్పుడు జగన్ బయట తిరగలేరని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.పోలవరం తెలంగాణపై నిర్వహించింది.

అఖండ భూమి



# వైసీపీ నేతలు ఉన్మాదులను వెనకేసుకొస్తున్న తీరు దారుణం

**ఓటమి పాఠాలు నేర్చుకొని వైసీపీ నేతలు**

**కూటమి పాలనకు పెరుగుతున్న ఆదరణ**

**చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్**

**పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** జగన్ తాను అధికారంలోకి వస్తే అందరికీ అమ్మ ఒడి ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం చెప్పి న మాట ప్రకారం, ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందిరికీ తల్లికి వందనం డబ్బులు వేస్తోంది. ఈ పథకం నిర్విరామంగా అమలైతే తమకు పుట్టగతు లు ఉండవని జగన్ గ్రహించి.తన రౌడీ, గంజాయి మూకల తో పరామర్శల పేరుతో తిరుగుతూ శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కూటమి పాలనకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అమలు చేస్తున్న పథకాన్ని విమర్శిస్తూ ఉనికి కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఓటమి పాఠాలు నేర్చుకొని వైసీపీ నేతలు..**

ఓటమి నుంచి వైసీపీ నేతలు ఇంకా పాఠం నేర్చుకోలేదని, ఎందుకు ఓడిపోయామనే పరిశీలన కూడా చేసుకోలేదని బాలాజి పేర్కొన్నారు. రాష్ట్రంలో రౌడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి విడదల రజిని జగన్ పర్యటనపై సమర్థిస్తూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. శాంతి భద్రతల సమస్య లేకుండా పర్యటన కొనసాగించాలని పోలీసు అధికారులు ఆదేశిస్తే, పర్యటనను అడ్డుకోవడం అవుతుందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇరువురు వ్యక్తులు మృత్యువాత పడితే ఆ కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని నిలదీశారు. ప్రజలనా? రప్పా.. రప్పా నరుకుతారట! చెక్కేస్తాం.. తొక్కుకుంటూ పోతాం.. అంతు చూస్తాం.. అంటోన్న ఉన్మాదులని నిస్సిగ్గుగా సమర్థించటం ఎంతవరకు సమంజసమో తెలిపాలన్నారు. జగన్ కోసం వైసీపీ నేతలు, వాళ్లు తయారు చేసిన రౌడీలు పెట్టిన కటౌట్లు ప్రజల్ని భయపెట్టేలా ఉన్నాయన్నారు. ఉన్మాదులని ఖండిరచాల్సింది పోయి, ప్రోత్సహిస్తున్న ఇలాంటి వాళ్ళని ఏమనాలని ప్రశ్నించారు.

# ఈ కేసులో మున్సిపల్ అధికారులకు క్రిమినల్ కేసులు తప్పవా...?

**ఒక కేసు నుంచి తప్పించుకున్నా..**

**వెంటాడు తున్న మరో కేసు**

**అప్పట్లో పనిచేసిన మేనేజర్ ,కమిషనర్‌పై చర్యలు**




**చిలకలూరిపేట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీలో సంచలనం రేకెత్తించిన కుంబకోణంలో 10 ఉద్యోగులు సస్పెండ్ కు గురికావడం, పలువురు ఉన్నతాధికారులు శాఖ పరమైన విచారణకు ఆదేశించటం తెలిసిందే. ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని చేసిన తప్పుకు ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకున్నారు. అయితే ఈ వ్యవహారంలో దుర్వినియోగం అయిన నగదును తిరిగి మున్సిపాలిటీకి చెల్లించినట్లు తెలిసింది. దీంతో ఉద్యోగులు, అధికారులు ఈ వ్యవహారం నుంచి బయట పడే అవకాశం ఉంది. అయితే మరో కుంబకోణంలో అప్పట్లో విధులు నిర్వహించిన షరాఫ్, మున్సిపల్ మేనేజర్, కమిషనర్ పై క్రిమినల్ చర్యలు తప్పేలా లేవు. ఈ అంశంపై ప్రస్తుతం చిలకలూరిపేట మున్సిపాలిటీలో చర్చ కొనసాగుతుంది.

**ఈ అవినీతిపై అధికారులపై క్రిమినల్ చర్యలు తప్పవా...?**

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఐ. గంగాభవాని రూ.34,34,397లను నకిలీ రశీదుల ద్వారా దుర్వినియోగం చేసినట్లు గుర్తించబడింది. ఈ మొత్తం నుండి రూ.12,94,024/-ను తిరిగి చెల్లించినప్పటికీ మిగిలిన రూ.21,40,373లు ఇంకా వసూలు కావాల్సి ఉంది. జమచేసినట్లు తెలిసింది. ఈ అవినీతి ఇలా ఉంటే జూనియర్ అసిస్టెంట్ షరాఫ్‌గా పనిచేసిన ఉద్యోగం రూ.13,67,185లను బ్యాంకులో జమచేయకుండా దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. రూ. 6లక్షల వరకు మున్సిపాలిటీ చెల్లించినట్లు తెలిసింది. అయితే అప్పట్లో విధులు నిర్వహించిన మేనేజర్, కమిషనర్‌పై కూడా చర్యలు తప్పేలా లేవు. ఈ వ్యవహారంలో దుర్వినియోగం అయిన నగదును చెల్లించకపోతే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. ఒక కేసు నుంచి బయట పడినా వీరిని మరో కేసు వెంటాడటం విశేషం.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం









**ప్రతినిధి, ఆలేరు జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కమలమ్మ జనార్దన్ గార్డెన్లో శనివారం నాడు ప్రముఖ యోగా నిర్వాహకులు బండిరాజుల శంకర్ ఆధ్వర్య.లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మనం పొందే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రతినిధులు, మహిళలు, యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం.



**ఆలమూరు, జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరు లో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం స్వామివారి వార్షిక కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా స్వామివారిని పెండ్లి కుమారుడు గా పల్లకిలో గ్రామోత్సవం నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామి అమ్మవార్లను ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ తో పాటు పలువురు వేద పండితులు వేదమంత్రాలు నడుమ కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. కళ్యాణ్ ఉత్సవాలలో స్వామివారికి ప్రత్యేక పూజలను సందీప్ అపూర్వ దంపతులు నిర్వహించారు. కల్యాణోత్సవాలు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు స్వాగతం పలికిన బెహరాన్ జనసేన కన్వీనర్ రాయుడు.



**ఆలమూరు, జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** బెహరాన్ లో జరిగే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు నిమిత్తం బెహరాన్ విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడుకు ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన బెహరాన్ జనసేన పార్టీ కన్వీనర్ రాయుడు వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో బెహరాన్ లో చేపట్టిన కళ్యాణోత్సవాలలో పాల్గొనడానికి టిటిడి చైర్మన్ హోదాలో బిఆర్ నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తరఫున బెహరాన్ కన్వీనర్ రాయుడు వెంకటేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు.

## యోగ సాధన తో రోగాలు మటుమాయం

**మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో యోగాంధ్ర**





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** నిత్యం యోగా సాధన తో రోగాలను మటుమాయం చేసుకోవచ్చని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్, బిజెపి జిల్లా నేత చక్రరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మంప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివకుమార్ విద్యార్థులచే పలు యోగాసనాలు వేయించారు. అనంతరం విద్యార్థుల నుద్దేశించి శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా పాటించాలన్నారు. యోగాతో మానసిక ఆరోగ్యం శారీరక దారుఢ్యం కలుగుతాయన్నారు. జిల్లా నేత చక్రరావు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులంతా ధ్యానం, యోగాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా సత్ప్రవర్తనతో మెరగాలని సూచించారు. చిట్టెంపాడులో బిజెపి మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, సహాయ కార్యదర్శి చిన్ని రాజుల ఆధ్వర్యంలో గ్రామస్తులచే యోగాసనాలు వేయించారు. యోగా యొక్క ప్రాముఖ్యతను నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నేత గాలి దేముడు, ప్రధాన కార్యదర్శి పద్మరాజు (నాని ), పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శ





**విశాఖపట్నం,కాకినాడ జిల్లా జగ్గంపేట: జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపట్ల ఎమ్మెల్యే , టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. విశాఖపట్నంలోని పల్లా శ్రీనివాసరావు స్వగృహంలో ఆయనను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 1989 నుంచి తెలుగుదేశం పార్టీకి ఆయన సేవలందించారని గుర్తు చేశారు. 1994లో జరిగిన ఎన్నికల్లో విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారన్నారు. సౌమ్యుడిగా పేరుగాంచిన పల్లా సింహాచలం శాసనసభ్యుడిగా ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచారు. అని వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. పల్లా కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, కన్నబాబు, చదరం చంటిబాబు, బోదిరెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## జెఎంజె, ఫ్రెండ్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవం






**ఆలేరు జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎంజే ఉన్నత పాఠశాలలో మేరా యూత్ భారత్ యాదాద్రి జిల్లా సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జయ భవాని అధ్యక్షత వహించగా ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య మాట్లాడుతూ యోగా ఆసనాల వలన శరీరాకృతి, మనశ్శాంతి, ఆత్మబలం అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఎలాంటి క్రోధ విభేదాలు లేని శాంతికి సమాజం నిర్మాణం కోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ చేయడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణ్, పూల కళ్యాణ్, చంద్రకుమార్, మాధవ్, అనిల్, పాఠశాల అధ్యాపక బృంద, విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

## స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్





**యాదగిరిగుట్ట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం నాడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య కమిషన్ కమిటీ సభ్యులు ఎన్ రాంబాబు నాయక్, కే లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట ప్రవీణ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఇది ఎస్సీ కమిషన్ జి శ్యాంసుందర్, డిపి సీడీవో పి యాదగిరి, యాదగిరిగుట్ట తాసిల్దార్ డి గణేష్ నాయకులు స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వారికి ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలను అందించారు....

## అంతర్జాతీయ యోగ దినోత్సవం



**కాట్రేనికోన జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో శనివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటాచలం, మండల విద్యాశాఖ అధికారి యమ్ వెంకటరమణ,నాయకులు మాజీ రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు,కాట్రేనికోన ఎంపీపీ కొల్లాటి సత్యవతి సత్యం, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్,నీటి సంఘం నాయకులు వాసంశెట్టి రాజేశ్వరరావు,హై స్కూల్ విద్యార్థులు,ఉపాధి హామీ కూలీలు,సచివాలయ సిబ్బంది,రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగ ఏకాగ్రతను పెంపొందించడానికి తోడ్పడుతుంది

**కాట్రేనికోన జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మన ఋషులు మానవాళికి ఇచ్చిన వరం యోగ అయితే దాన్ని విశ్వ జానీ నం చేసిన మహానీయుడు ప్రధాని నరేంద్ర మోడీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు కాట్రేనికోన మండలం నడవపల్లి సచివాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ దుమ్మేటి పల్లవి వెంకట్రావు సచివాలయం సెక్రటరీ ఏ సురేష్ బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా యోగా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో , సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు ఉపాధి శ్రామికులు డ్వాక్రా గ్రూప్ యానిమెట్రీ సరస్వతి మహిళలు అందరు చేత యోగాసనములు సూర్య నమస్కారాలు చేయించడం జరిగినది మన ఆరోగ్యం రక్షణ కోసం మనమందరం ప్రతిరోజు ఉదయం 20 నిమిషాలు యోగాసేద్దాం అని అన్నారు తదనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ గిడ్డి శ్రీను మరియు ఉపాధి శ్రామికులు ఆధ్వర్యంలో ఉపాధి శ్రామికుల చేత యోగా చేయించడం జరిగినదిఈ కార్యక్రమంలో గువ్వల సత్తిబాబు పాకలపాటి సీతరాజు వర్మ గిడ్డి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఉద్యమంలా అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం

**ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ కే వెంకటేశ్వరావు నిర్వహించారు**








**పుల్లలచెరువు జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** నిత్య యోగతో మానసిక ఉల్లాసం సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పుల్లల చెరువు తాసిల్దార్ కే వెంకటేశ్వరరావు. ఈ ఓ ఆర్డీ శ్రీనివాసులు.అన్నారు. అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం వైభవంగా నిర్వహించారు. సందర్భంగా తాసిల్దార్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగ దినోత్సవం నిర్వహిస్తున్నారని దానిలో భాగంగానే నేడు వాడవాడల యోగా దినోత్సవం చేపట్టడం జరిగిందన్నారు. నిత్య యోగాతో మానసిక ఉల్లాసం సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు అంతే కాకుండా యోగాతో మానసిక రోగాలు కూడా నయమై అద్భుత మైన ఫలితాలు పొందవచ్చు అన్నారు ప్రతి మనిషి జీవితంలో ప్రతిరోజు యోగాతో దైవచింతల తో తన దినచర్య మొదలుపెడితే జీవితంలో ఆరోగ్యం పరంగా మంచి ఫలితాలను పొందవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఈ యోగా దినోత్సవం లో . ఈ ఓ ఆర్డీ శ్రీనివాసులు మాట్లాడుతూ జ్ఞాపకశక్తికి. శరీరం దృఢత్వానికి యోగ మంచి సాధనం అని అందరూ యోగ ప్రతి రోజు చేసి మీ ఆయుష్ ని పెంచుకోవాలని అనారోగ్య రుగ్మతల నుండి కాపాడే గొప్ప సాధనం యోగా అని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు యోగ ఆంధ్ర కార్యక్రమంతో ప్రపంచ రికార్డ్ నెలకొల్పుతున్న ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో .తాసిల్దార్ కే వెంకటేశ్వర్రావు .ఈఓఆర్డీ శ్రీనివాసులు. రిటైర్డ్ ఆర్మీ బుజ్జి. పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో పిల్లలతో కలిసి యోగాసనాలు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## నాతవరంలో ఘనంగా యోగా దినోత్సవం








**నకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో పలుచోట్ల అంతర్జాతీయ యోగా దినోత్సవం ని పురస్కరించుకొని శనివారం వివిధ ప్రభుత్వ కార్యాలయంలో వద్ద యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల ఆధ్వర్యంలో యోగా నిర్వహించడం జరిగింది అనంతరం నాతవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద తమ సిబ్బందితో కలిసి యోగ నిర్వహించారు నాతవరం గ్రామ వార్డు సచివాలయం వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి నాయకులు కలిసి యోగ డే నిర్వహించారు డి ఎర్రవరం ములగపూడి తదితర గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతి ఉపాధి పథకం కూలీలు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని అంతర్జాతీయ జాతీయ దినోత్సవం నిర్వహించారు

# నేటి యోగాంధ్ర...రేపటి ఆరోగ్య..
# అభివృద్ధి ఆంధ్రాకు బాటలు వేయనుంది : ప్రత్తిపాటి



మంత్రుల సమిష్టి పనితీరు... అధికారుల చక్కని సమన్వయంతో యోగాంధ్ర ఊహించినదానికంటే మిన్నగా విజయవంతమైంది :ప్రత్తిపాటి.

ప్రజల సొమ్మును రంగులు..రాళ్లు..

కోర్టువాయిదాలకు వెచ్చించినవారు యోగాంధ్ర నిర్వహణపై మాట్లాడితే ఎలా?

**చిలకలూరిపేట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** చేపట్టిన ప్రతి పనిని... రాష్ట్రప్రజలు సహా ప్రపంచమే మెచ్చేలా చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి మంత్రులు సమిష్టి కృషి, అధికారుల సమన్వయం కలగలిసి యోగాంధ్ర కార్యక్రమం ఊహించినదానికంటే అద్భుతంగా విజయవంతమైంది. నేటి యోగాంధ్ర ..రేపటి ఆరోగ్య, అభివృద్ధి ఆంధ్రాకు బాటలు వేయనుంది. 3లక్షల మందికి పైగా యోగాంధ్రలో ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు, 22,122 మంది గిరిజన విద్యార్థుల యోగాసనాలు గిన్నిస్ రికార్డులో చోటు సంపాదించడం రాష్ట్రానికే గర్వకారణం. సూరత్ లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని తలదన్ని... విశాఖ యోగాంధ్ర వేడుకలు పలు రికార్డులు సాధించాయి. ఇది నిజంగా ప్రతి తెలుగువాడు గర్వించాల్సిన విషయం. యోగాంధ్ర నిర్వహణలో భాగంగా కీలక బాధ్యతలు అప్పగించి, ప్రపంచం గర్వించే విజయంలో భాగస్వామిని అయినందుకు ఎంతో



సంతోషంగా ఉంది. చంద్రబాబు పిలుపునకు స్పందించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి యోగాంధ్రలో పాల్గొన్నవారికి.. యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎక్కడికక్కడ యోగాసనాలు వేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రజలు.. ప్రభుత్వ యంత్రాంగం ప్రణాళిక ప్రకారం పనిచేస్తే ఫలితం ఎంత గొప్పగా ఉంటుందో యోగాంధ్ర ద్వారా నిరూపితమైంది. ఈ యోగా ఒరవడి ఇలానే కొనసాగి.. రాష్ట్ర ప్రజల జీవితాల్లో యోగాభ్యాసం దినచర్య కావాలి. అప్పుడే చంద్రబాబు సంకల్పించినట్టుగా రాష్ట్రం స్వల్పకాలంలోనే ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మారుతుంది.

**చంద్రబాబు యోగాంధ్ర ప్రపంచఖ్యాతి తెస్తే.. జగన్ పాలన ప్రపంచానికి దూరంచేసింది**

ప్రపంచమంతా యోగాంధ్రను కొనియాడుతుంటే, దుష్ప్రచారమే ఊపిరిగా బతికే కొందరు ప్రజల సొమ్ము వృథా చేశారంటూ పెడార్థాలు తీస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠ, ముఖ్యమంత్రి పరపతి పెరగడాన్ని జీర్ణించుకోలేకనే వారు తమ అసూయ వెళ్లగక్కుతున్నారు. యోగాంధ్ర నిర్వహణకు కేంద్రం రూ. 75కోట్లు కేటాయించిందనే విషయం తెలియని మందబుద్ధులకు ఏం చెప్పినా ఉపయోగం లేదు. గిన్నిస్ వారు గుర్తించిన విజయాన్నిగుర్తించలేని స్థితిలో ఉన్నందుకు వారు తమపై తామే సిగ్గుపడాలి. ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగంచేసి, వారి సొమ్మును రంగులు.. రాళ్లు.. ఆఖరికి కోర్టు వాయిదాలకు వెచ్చించినవారు అలా మాట్లాడటం సిగ్గుచేటు. చంద్రబాబు తలపెట్టిన యోగాంధ్ర రాష్ట్రానికి ప్రపంచఖ్యాతి తీసుకొస్తే.. జగన్ విధ్వంసక..వినాశకర పాలన ఏపీని ప్రపంచపటంలోనే లేకుండా చేసింది. " అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ కు ఘన సన్మానం









దళితుల సమస్యలపై చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్....

**భువనగిరి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాడు జరిగిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ జక్కి వెంకటయ్య హాజరైన సందర్భంగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని దళిత సమస్యలపై ఈ సందర్భంగా వారు చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ తొలి విడత దళిత బంధు పథకంలో భాగంగా ఈ యాదాద్రి భువనగిరి జిల్లాలో లబ్ధి పొందిన దళిత బంధు లబ్ధిదారులలో పూర్తి స్థాయిలో నగదును జమ చేయకుండా పెండింగ్లో ఉంచాలని గుర్తు చేశారు. పెండింగులో ఉన్న నగదును వెంటనే నిజమ చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటూ, భూములపై హక్కు కలిగి ఉన్న నిరుపేద దళితులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 314 సర్వేనెంబర్ లో సుమారు పది సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని అంబేద్కర్ భవన్ పేరిట వెంటనే పట్టా అందించి, అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతినెల వివిధ మండలాల్లోని అనేక గ్రామాలలో నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డే ను నామమాత్రంగా నిర్వహించకుండా సంబంధిత అధికారులు, షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో పర్యటించి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరై, ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన సత్వరమే చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, బండారి శివకుమార్ మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, గంధ మల్ల బిక్షపతి మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్సీ కమిషన్ చైర్మన్







**యాదగిరిగుట్ట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** యాదగిరిగుట్ట. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం నాడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య కమిషన్ కమిటీ సభ్యులు ఎన్ రాంబాబు నాయక్, కే లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట ప్రవీణ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఇది ఎస్సీ కమిషన్ జి శ్యాంసుందర్, డిపి సీడీవో పి యాదగిరి, యాదగిరిగుట్ట తాసిల్దార్ డి గణేష్ నాయకులు స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వారికి ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలను అందించారు....

## వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు చిలకలూరిపేట పట్టణంలోని చార్లెస్ కాన్వెంట్ మెయిన్ డ్రైన్ పట్టణంలోని అనేక వార్డుల్లోని మెయిన్ డ్రైన్స్ నందు షీల్ట్ పూడిక తీయుట కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎక్కడ రోడ్ల మీద వర్షం నీరు నిలువ ఉండకుండా. సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీపతి హరిబాబు,మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీం,శానిటరీ ఇనస్పెక్టర్ లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జెఎంజె, ఫ్రెండ్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవం






**ఆలేరు జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎంజే ఉన్నత పాఠశాలలో మేరా యూత్ భారత్ యాదాద్రి జిల్లా సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జయ భవాని అధ్యక్షత వహించగా ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య మాట్లాడుతూ యోగా ఆసనాల వలన శరీరాకృతి, మనశ్శాంతి, ఆత్మబలం అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఎలాంటి క్రోధ విభేదాలు లేని శాంతికి సమాజం నిర్మాణం కోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ చేయడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణ్, పూల కళ్యాణ్, చంద్రకుమార్, మాధవ్, అనిల్, పాఠశాల అధ్యాపక బృంద, విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

## యోగా దినోత్సవం.....



**ఆలేరు జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కమలమ్మ జనార్దన్ గార్డెన్లో శనివారం నాడు ప్రముఖ యోగా నిర్వాహకులు బండిరాజుల శంకర్ ఆధ్వర్య.లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మనం పొందే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రతినిధులు, మహిళలు, యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## యానాం న్యాయ సేవాసమితి ఆధ్వర్యంలో వృద్ధులపై వేధింపుల నివారణ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించిన న్యాయవాదులు



యానం ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన రోజును పురస్కరించుకొని యానం సబ్-కోర్ట్ యానాం న్యాయ సేవాసమితి(యానాం లీగల్ ఎయిడ్ కౌన్సిల్) ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు-ద్దేశించిన చట్టాల-హక్కులపై న్యాయవాదులు పలువురు మాట్లాడుతూ,,వృద్ధులపట్ల నిరాదరణ తగ్గించేందుకు,ఆదరణ పెంచేందుకు,వారి నుంచి సమాజం నేర్చుకోవాల్సిన అనుభవపాఠాల ఆవశ్యకతపై,వారి సమస్యల పరిష్కారాలపై తీసుకోవాల్సిన పనులపై,కుటుంబ సభ్యుల నుంచి ఎదుర్కొనే వేధింపుల నివారణకు,వారికి ప్రయాణాల్లో రాయితీలపై,ఫించన్లపై, ఉచిత వైద్యంపై శుక్రవారం నాడు జరిగిన యానం న్యాయ సేవాసమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వృద్ధుల సంక్షేమం, తల్లిదండ్రుల పోషణ చట్టం 2007 తదితర చట్టాలపై అవగాహన కల్పించారు,కుటుంబం సంక్షేమంకోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన వారికి జీవిత అంత్యభాగంలో(చివరి రోజులలో)సముచిత స్థానం లభించాల్సి వుందని న్యాయవాదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ జడ్జి ఆర్.సుబ్రహ్మణ్యం, న్యాయసేవాసమితి న్యాయవాది పి.ఆది నారాయణమూర్తి, న్యాయవాదులు ఎం.నటరాజన్, కె .విజయకుమార్, ఏ.పి.పి.ఎస్.ఎస్ శ్రీనివాస్,పడాల సుబ్బారావు,గెడ్డం భ్రమరాంబిక, స్వరాజ్యలక్ష్మీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ....






**కాకినాడ జిల్లా కిర్లంపూడి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కిర్లంపూడి మండలం వీరవరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగ ఆసనాలు చేసిన కిర్లంపూడి మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు తోట రవి, కిర్లంపూడి జడ్పిటిసి సభ్యులు తోట గాంధీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞాపకశక్తికి, శరీర దృఢత్వానికి యోగ మంచి సాధనం అని అందరూ యోగ ప్రతిరోజు చేసి మీ ఆయుష్ ని పెంచుకోవాలని అనారోగ్య రుగ్మతల నుండి కాపాడే గొప్ప సాధనం యోగా అని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగా ఆంధ్ర కార్యక్రమంతో ప్రపంచ రికార్డు నెలకొల్పుతున్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎండిఓ హరికృష్ణ, వీరవరం టిడిపి నాయకులు గొల్లపల్లి సూరిబాబు, వీరవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడవాడలా ఉద్యమంలా అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం

సచివాలయాల్లో పండుగ వాతావరణం





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** నిత్య యోగతో మానసిక ఉల్లాసం సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గిరిజన మోర్చా అల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు అన్నారు. అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలో గోకిరి, నడింపాలెం , బట్ట పలుకుల తో పాటు అనేక సచివాలయాల్లో యోగా దినోత్సవం వైభవంగా నిర్వహించారు. సందర్భంగా అరిమిల రాజు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు ఆమూరు రంజిత్ కుమార్, టిడిపి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగ దినోత్సవం నిర్వహిస్తున్నారని దానిలో భాగంగానే నేడు వాడవాడల యోగా దినోత్సవం చేపట్టడం జరిగిందన్నారు. నిత్య యోగాతో మానసిక ఉల్లాసం సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు అంతే కాకుండా యోగాతో మానసిక రోగాలు కూడా నయమై అద్భుత మైన ఫలితాలు పొందవచ్చు అన్నారు ప్రతి మనిషి జీవితంలో ప్రతిరోజు యోగాతో దైవచింతల తో తన దినచర్య మొదలుపెడితే జీవితంలో ఆరోగ్యం పరంగా మంచి ఫలితాలను పొందవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఈ యోగా దినోత్సవం లో పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చల మంగ తల్లిపెసా కమిటీ కార్యదర్శి గడుతూరి సాయి, వి ఆర్ పి పూర్ణిమ పంచాయతీ కార్యదర్శి సంతోషి లక్ష్మి, నడింపాలెం పంచాయతీ కార్యదర్శి మోహన్ కృష్ణ పీసా కమిటీ సభ్యులు సింహాచలం సచివాలయ సిబ్బంది, కొండపోకిరి సర్పంచ్ రేగటి ముసలి నాయుడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు సింహాచలం టిడిపి నాయకులు ఏలూరు రత్నం నడిగట్ల దిలీప్ కుమార్ ద్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం.. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు అధ్యక్షతన శానిటేషన్ సిబ్బంది తో సమీక్ష సమావేశం





**చిలకలూరిపేట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు శానిటరీ మెస్త్రీ లు సెక్రటరీ లతో మునిసిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రఫాని పాల్గొని మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలనుసరించి పట్టణంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు తో ప్రజలు ఇబ్బందులు పడుకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని మరియు పట్టణంలోని బావులను కూడా శుభ్రం చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో రోడ్లపై వర్షపునీరు నిలబడకుండా పారిశుద్ధ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షపునీరు ఎప్పటికప్పుడు డ్రైన్లు లో పారే విధంగా చర్యలు చేపట్టమని తెలిపారు. ఇప్పటికే భారీ డ్రైన్లు లో పూడికతీత పనులు ప్రారంభించమని.... సిబ్బంది కూడా ఆ విధంగా పనిచేసి పారిశుధ్య నిర్వహణను మెరుగు పరచాలని లేని ఎడల చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో శానిటేషన్ ఇనస్పెక్టర్ల. సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు , మేస్త్రులు పాల్గొన్నారు

## ఆర్.వి.యస్.సి.వి.యస్. ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**చిలకలూరిపేట జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగ దినోత్సవంసందర్భంగాస్థానికఆర్.వి.యస్.సి.వి.యస్. ఇంగ్లీషు మీడియం హై స్కూల్ ప్రాగణంలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యాసంఘం ప్రెసిడెంట్ తేళ్ళ సుబ్బారావు యోగ దినోత్సవం ప్రాముఖ్యతను మరియు యోగ ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులందరికీ చాలా చక్కగా వర్ణించారు. అలాగే సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ మైలవరపు శివానంద కుమార్ యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో ఈ యోగ దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరి అదృష్టం అని, యోగ రోజు మన దిన చర్యలో భాగం కావలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ షేక్ గౌషల్ ఆజామ్ పాల్గొని యోగ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## యోగాను వారసత్వంగా అందిద్దాం మాజీ ఎమ్మెల్సీ




**మడకశిర,జూన్21 అఖండ భూమి న్యూస్:**యోగాను వారసత్వంగా భావితరాలకు అందిద్దామని మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి అన్నారు. శనివారం మడకశిర పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ స్థానిక అధికారులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో గ్రామాల నుంచి రాజధాని వరకు దాదాపు రెండు కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ ఘనతను ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగా కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత దేశంలో ప్రాచీన కాలం నుంచి వస్తున్న యోగ కార్యక్రమ%శీ%ను రాబోవు తరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మానవుని యొక్క మేధస్సును పెంపొందించడానికి ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండాలంటే యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, జనసేన బిజెపి టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, పతాంజలి యోగ శిక్షణ సిబ్బంది విద్యార్థులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యానం ఫ్రెంచ్ విముక్తి పోరాట, స్వాతంత్ర్య సమరయోధురాలు కామిశెట్టి సావిత్రి 40 వ వర్ధంతి




**యానం జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి స్టేట్ మొట్టమొదటి మహిళా శాసనసభ్యురాలు, ఫ్రెంచ్ విముక్తి పోరాట, స్వాతంత్ర్య సమరయోధురాలు కామిశెట్టి సావిత్రి 40 వ వర్ధంతి సందర్భంగా ఆమె కాంస్యవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించినప్రాంతీయ పరిపాలన అధికారి ఎనుస్వామి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అడలర్సన్, సావిత్రి కుటుంబ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడలర్సన్ మాట్లాడుతూ కామిశెట్టి సావిత్రి ఫ్రెంచివిముక్తి పోరాటంలో ఆమె కీలకపాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధురాలని, మద్రాసు లేడి వెల్లింగ్టన్ మహిళా కళాశాలలో విద్యాభ్యాసం చేశారని, యానాంకు చెందిన పుదుచ్చేరి అసెంబ్లీ మాజీ స్పీకర్ కామిశెట్టి శ్రీపరశురామ వరప్రసాదరావు నాయుడుతో ఆమెకు వివాహం జరిగిందని 1948లో భర్త పరశురామ వరప్రసాదరావు నాయుడితో కలిసి ఫ్రెంచివారి నుంచి యానాం విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేశారని, భారత తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో సావిత్రి యానాంను ఫ్రెంచి వారి నుంచి విముక్తి చేయాలని కోరారని, 1959-1964 వరకూ ఫ్రెంచి కాలంలోనే కనకాలపేట నియోజకవర్గ శాసనసభ్యురాలుగా మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా పుదుచ్చేరి రాష్ట్ర పార్లమెంటరీ కార్యదర్శిగా పదవిని చేపట్టారని, 1964-1967 వరకూ యానాం పట్టణ ప్రథమ మహిళా మేయర్ గా అనేక సేవలందించారని, 1985 జూన్ 21న మృతి చెందారని కామిశెట్టి సావిత్రి సేవలకు గుర్తింపుగా యానాం శివారు గ్రామం సావిత్రినగర్ ఆమెపేరు పెట్టారని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అడలర్సన్ తెలిపారు.

# గుల్మోహర్ పార్క్ కాలనీ , పార్క్ లో ఇంటర్నేషనల్ యోగా డే...

**శేరిలింగంపల్లి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** నూనె సురేందర్ గురూజీ గారెలవెంకటేష్ ముదిరాజ్ గురూజీ కాలనీ అధ్యక్షులు ఖాసిం సార్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆహ్వానం మేరకు గుల్మోహర్ పార్క్ కాలనీ వాసులు దగ్గరలో ఉన్న నేతాజీ నగర్ కాలనీ ప్రజలు బాపునగర శేర్లింగంపల్లి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని యోగా చేస్తూ పండుగ వాతావరణం లో సంతోషంగా యోగ ఉత్సవాన్ని జరుపుకున్నారు. మొదటగా నూనె సురేందర్ గురూజీ ప్రసంగిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అందరు యోగా చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని శిక్షకులను ఉద్దేశించి కోరడం జరిగింది గత 8 సంవత్సరముల నుండి ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం గుల్మార్ పార్కులో నిర్వహిస్తూనే ఉన్నాం కాలనీ వాసులు చుట్టు ప్రక్కల ఉన్న కాలనీవాసులు కూడా పాల్గొని యోగా చేసి మీ ఆరోగ్యం కాపాడుకోండని పిలుపునిచ్చారు. సీనియర్ రాజేంద్ర గురూజీ అందరూ యోగ చేయాలని మీ ఆరోగ్యం కాపాడుకోవాలని క్లుప్తంగా ప్రసంగించి ప్రతిరోజు యోగా చేయాలని చెప్పడం జరిగింది,యోగ గురూజీవెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గుల్మోహర్ పార్కులో యోగ శిక్షకులు రోజురోజుకు తగ్గిపోతున్నందున దయచేసి గుల్మోర్ పార్క్ కాలనీ వాళ్లు నేతాజీ నగర్ కాలనీ వాళ్లు చుట్టుపక్కల కాలనీ వాళ్లు ఉచిత యోగ శిక్షణ శిబిరంలో ప్రతిరోజు పాల్గొని తమ తమ ఆరోగ్యాలు కాపాడుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులైన బేరి రామచంద్ర యాదవ్ తన ప్రసంగంలో ఎల్బీ స్టేడియంలో యోగా కార్యక్రమానికి మేము హాజరై కేంద్రమంత్రివర్యులైన కిషన్ రెడ్డిఆధ్వర్యంలో జరిగిన యోగడే లో కొంతవరకు ఆరోగ్య సూత్రాలు నేర్చుకున్నామన్నారు .గుల్ మోహర్ పార్క్ లో గారెల వెంకటేష్ ముదిరాజ్ గురూజీ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు యోగ నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యం కాపాడుకునే ప్రాముఖ్యతతో




గుల్మోర్ పార్క్ కాలనీవాసులు నేతాజీ నగర్ కాలనీ వాసులు చుట్టుపక్కల ఉన్న కాలనీ ప్రజలు ఇంకెవరైనా తమ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఇక్కడికి వచ్చి ఉచితయోగ శిక్షణలో పాల్గొనండి మీ ఇంటి దగ్గరైనా యోగ చేయండి . యోగ వల్ల మన దినచర్య మనసు మైండ్ తెలివిగా పనిచేస్తుందని కోరుకుంటూ ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ పాల్గొని తప్పక యోగ చేయాలని ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు అభివందనాలు తెలియజేయడం జరిగింది. గుల్జి మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు పెద్దలు ఖాశీం సుదీర్ఘంగా ప్రసంగిస్తూ మహాభారతంలోని కొన్ని రామాయణంలోని కొన్ని ఋషుల వల్ల మేలు జరిగిన కొన్ని విషయాలు తెలియజేస్తూ యోగా పితామహుడు పతంజలిని జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యం వల్ల సంతోషం ఆనందం కలుగుతుందని ప్రతిరోజు చేసే దిన చర్యలు మన పనిలో కూడా ప్రశాంతత ఏర్పడుతుందని మన మైండ్ మంచిగా పని చేస్తుందని పాజిటివ్ గానే వెళ్లడం గొప్ప విశేషమని మంచినే మనం అనుసరించాలన్నారు, చెడును దూరం చేయాలి అని విషయాలు యోగ చేసిన వాళ్ళు ధైర్యంగా అన్నిటిని ఎదుర్కొని నిలబడగలుగుతారు ఆరోగ్యంగా ఉండి ఎన్ని కష్టాలు వచ్చినా వాళ్ళ ఆత్మహత్య ఎలాంటి పరిస్థితిలో చేసుకోరు. యోగ భగవంతునితో సమానం ఆత్మ పరమాత్మతో మిళితమయ్యేది యోగ పతంజలి గారు నిర్దేశించిన ప్రకారం యోగ ప్రతిరోజు చేయాలని ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు యోగ ఎవరి సొత్తు కాదని కులాలకు మతాలకు అన్నింటికి అతీతంగా యోగ ఆరోగ్యకరమైన ఔషధం.ఈ విషయంలో శ్రద్ధ వహించి యోగాతో ప్రశాంత జీవనం గడపాలని సంతోషమే సగం బలమని యోగాలో మునిగి ఆనందగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఖాసింసార్ తో పాటు యోగా గురువులు సీనియర్ రాజేందర్ గురూజీ సురేందర్ గురూజీ. వెంకటేష్ ముదిరాజ్. గురూజీ, మహిళా యోగ గ్రూప్ ఉదయ్ కుమార్ గారికి కూడా ఘనంగా సన్మానించడం జరిగింది, ప్రధాన కార్యదర్శి ఆనంద రావు, ప్రభాకర్ చారి, కోర్ కమిటీ సభ్యులు బిల్డర్ వెంకటేశ్వర్లు సినీ నిర్మాత రాజేంద్రప్రసాద్, సాయినాథ్, యువత ప్రసాద్, గణేష్, నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు కె నరసింహ యాదవ్, నాగరాజు, శివకుమార్, గాయత్రి, విజయ, రమాదేవి, రాధా, పద్మ, సాయి ప్రియ, రాధా రాణి రెడ్డి, అమృత, కిమ్బుంద్ హరి ఓం, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రఘురాం పెద్దలు అభిమానులు కార్యకర్తలు యోగా శిక్షకులు పాల్గొని ఇంటర్నేషనల్ యోగడే ను విజయవంతం పండుగలాగ చేయడం విశేషం యోగా శిక్షకులు గుల్ మోర్ పార్క్ మరియు నేతాజీ నగర్ కాలనీ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఇంటర్నేషనల్ యోగా డే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినవారికి ధన్యవాదాలు తెలియ చేశారు

# శేరిలింగంపల్లి లో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు




**రంగారెడ్డి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి 106 డివిజన్లో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి, స్థానిక కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి జయశంకర్ సార్ ప్రాంగణం లింగంపల్లి రైల్వే స్టేషన్ కు దగ్గరలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఉద్యమకారులు సంగారెడ్డి నర్సింగ్ రావు గోవింద్ చారీ సాయన్న వీరేశం గౌడ్ రాఘవరావు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ గోవింద్ చారి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి పురస్కరించుకొని పూల మాలలతో జయశంకర్ సార్ విగ్రహానికి అలంకరించారు, టెంకాయలు కొట్టి నివాళులర్పించారు. కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ప్రసంగిస్తూ తెలంగాణ ఆధ్యుడు ఉద్యమ నేత తెలంగాణ కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి కెసిఆర్ తన శిష్యునిగా స్వీకరించి తెలంగాణ సాధనలో అనేక అనేక ఉద్యమాలు చేయడం జరిగిందని. కాకతీయ విశ్వవిద్యాలయంలో వరంగల్ రిజిస్ట్రార్ గా వైస్ చాన్స్ లర్ గా అనేక పదవులను అనుభవించి 1969 ఉద్యమంలోను 2001 నుండి ఆయన చనిపోయే వరకు ఉద్యమంలో పాల్గొన్నారు. కెసిఆర్ తో పాటు కొండ లక్ష్మణ్ బాపూజీ కమ్యూనిస్టు మల్లయ్య నరసింహారెడ్డి జనార్ధన్ సార్ అనేక ఉద్యమకారులను ప్రోత్సహిస్తూ సలహాలు ఇస్తూ రోడ్షోలు వంటవార్పు రైల్ రోకో బస్సు యాత్ర అనేకమైన ఉద్యమ కార్యక్రమాలు చేపట్టి కేంద్ర ప్రభుత్వం అర్జీలు పెట్టుకుంటూ అందర్నీ కలుపుకొని తెలంగాణ సాధించడం జరిగింది. ఆయనను స్మరించుకుంటూ తెలంగాణ అభివృద్ధి చెందే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చింది జయశంకర్ సార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రీయ విశ్వవిద్యాలయం తో పాటు హైదరాబాద్ సిటీలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలు పాల్గొన్నావి. 369 మంది 1969లో ప్రాణాలు బలిదానం చేస్తే 2001 నుండి కెసిఆర్ 2014 వరకు సుమారుగా 12 00 మంది బలిదానం చేసి తెలంగాణ సాధించడం జరిగిందన్నారు, అనేకమంది ఉద్యమాలు చేస్తుంటే తెలంగాణ వచ్చింది ఆ విషయం మీ అందరికీ



తెలుసు అయినా సామాజిక న్యాయం జరగలేదు బీసీలకు న్యాయం జరగలేదని తెలంగాణ ఆస్తులను నీటిని నిధులను దోచుకొని పోతునారనిఆంధ్ర వాళ్ళను దూరం చేసిన తెలంగాణ వాసులైన పేదలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం చేసిన దానికి తగిన చర్య ఇంతవరకు తీసుకోలేదని బీసీలకు న్యాయం జరగాలంటే మరో సామాజిక ఉద్యమం చేయాల్సిందే నని పిలుపునిచ్చారు. విద్య వైద్యం ఉపాధి అనేక రంగాల్లో యువత ముఖ్యంగా మహిళలు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేట్లు ఉద్యమం ఏర్పాటు చేయాలని అందులో మీరందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు, జయశంకర్ సార్ ను స్మరించుకుంటూ జయశంకర్ సార్ అమర్ హై జయశంకర్ సార్ జిందాబాద్ జయశంకర్ సార్ జై జై తెలంగాణ నినాదాలతో కార్యక్రమం మార్మోగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో పాటు వీరేశం గౌడ్ రాఘవరావు యాదయ్య అనేక మంది పెద్దలు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ గోవింద్ చార, సంగారెడ్డి నర్సింగ్ రావు, నాగరాజు, విజయలక్ష్మి మంది మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయశంకర్ సార్ కు నివాళు లర్పించారు .

# భారతదేశానికి ఆదివాసులే మూల వాసులు

- ఈనెల 24 25 26 తేదీల్లో జరిగే ఆదివాసీల శిక్షణ శిబిరాలను విజయవంతం చేయాలి
- కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్



**సూర్యాపేట, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** 15వేల సంవత్సరాల క్రితమే భారతదేశానికి ఆదివాసులే మూల వాసులుగా పరిగణించబడ్డారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ లు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 24, 25, 26 తేదీల్లో జిల్లా కేంద్రంలోని రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి వసతి గృహం (రెడ్డి హాస్టల్) లో నిర్వహించే ఆదివాసుల శిక్షణ శిబిరంను విజయవంతం చేయాలని వారు కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదివాసులకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, అందించిన ఫలాలు అందాలంటే ఆదివాసీలు ఐక్యంగా ఉండాలని అన్నారు. భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన ప్రయోజనాలను వారికి దక్కకుండా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు గతంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పట్టాలు ఇచ్చిన విధంగా నేటి నేటి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంబాడీలు(బంజారా), కోయ, గోండు, చెంచులు, ఎరుకల వారిపట్ల కేంద్ర ప్రభుత్వం సది తల్లి ప్రేమను చూపుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఆదివాసుల హక్కులపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, ట్రైకార్ కార్పొరేషన్ తేజావత్ బెల్లయ నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గిరిజన నేతలు హాజరు కాలినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూల నుండి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లూనావత్ పాండు నాయక్, మాజీ జెడ్పిటిసి జాటోత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపీటీసీలు నాగు నాయక్, నాగమణి చత్రు నాయక్, మాజీ కౌన్సిల్ కమల చంద్రు నాయక్, నాగు నాయక్, లచ్చ వెంకన్న నాయక్, సోమ్లా నాయక్, మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

# పల్లాను పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి..



**సూర్యాపేట, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ రెడ్డితో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి ఉన్నారు.

# లింగంపేట్ పంచాయతీ కార్యదర్శి కి నోటీసులు జారీ చేయాలని ఆదేశించిన కలెక్టర్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లింగంపేట్ పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శనివారం లింగంపేట మండల కేంద్రంలోని గత సంవత్సరం డయేరియా సోకిన ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు సరిగా లేకపోవడంతో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ సంబంధిత లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాస్ నోటీసు జారీచేయాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పక్కాగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని లేనిచో చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించగా జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, డిఆర్డిఓ సురేందర్, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

మండల విద్యుత్ శాఖ ఏ ఈ నాగేశ్వరరావు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు మండల విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు సూచించారు. స్థానిక మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన వినియోగ దారులతో మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ను వినియోగంలోకి తెచ్చేందుకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. థర్మల్ వినియోగంతో వాతావరణం కాలుష్యం పెరిగే అవకాశం ఉందని అందుకే కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను వినియోగంలోకి దృష్టిసారించిందన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై తెచ్చేందుకు బ్యాంకులు విరివిగా రుణాలను ఇచ్చేందుకు ముందుకు వస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా గృహ వినియోగదారులకు ఒక కిలో వాట్స్ కు రూ.30, 000వేలు,2 కిలో వాట్ లకు రు.60,000 వేలు, మూడు కిలో వాట్ లకు 78000వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని వివరించారు. గ్రామీణ, గిరిజన, ప్రాంతాలతో సైతం కల్పించే ఈ రాయితీ లను ప్రజలు తమ విద్యుత్ చార్జీలను అదా చేసుకోవటానికి ఇంటి పై సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ఇతరులకు ఆదర్శం గా నిలవాలని ఏ ఈ నాగేశ్వరరావు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు తో విద్యుత్ వినియోగంతో పాటు 70శాతం విద్యుత్ బిల్లు వరకు తగ్గుతుందన్నారు.ప్రభుత్వం అందించే రాయితీ విషయాలను బ్యాంక్ ల ద్వారా అందుబాటులో ఉన్న రుణాల విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ఏ ఈ తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునేందుకు సహకారం సిబ్బంది అందిస్తారని తెలిపారు. ఏంతో ప్రయోజనం కలిగే సూర్య ఘర్ సోలార్ పథకాన్ని వినియోగించుకునేందుకు విద్యుత్ వినియోగదారులు ముందుకు రావాలని ఏ ఈ నాగేశ్వరరావు తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలో పారిశుధ్ధ్య పనులు ముమ్మరం.. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు అధ్యక్షతన శానిటేషన్ సిబ్బంది తో సమీక్ష సమావేశం





**చిలకలూరిపేట జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు శానిటరీ మెస్త్రీ లు సెక్రటరీ లతో మునిసిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రఫాని పాల్గొని మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలనుసరించి పట్టణంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు తో ప్రజలు ఇబ్బందులు పడుకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని మరియు పట్టణంలోని బావులను కూడా శుభ్రం చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో రోడ్లపై వర్షపునీరు నిలబడకుండా పారిశుద్ధ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షపునీరు ఎప్పటికప్పుడు డ్రైన్లు లో పారే విధంగా చర్యలు చేపట్టమని తెలిపారు. ఇప్పటికే భారీ డ్రైన్లు లో పూడికతీత పనులు ప్రారంభించమని.... సిబ్బంది కూడా ఆ విధంగా పనిచేసి పారిశుద్ధ్య నిర్వహణను మెరుగు పరచాలని లేని ఎడల చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో శానిటేషన్ ఇనస్పెక్టర్లు. సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు , మేస్త్రులు పాల్గొన్నారు

# ఆర్.వి.యస్.సి.వి.యస్. ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**చిలకలూరిపేట జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగ దినోత్సవంసందర్భంగాస్థానికఆర్.వి.యస్.సి.వి.యస్. ఇంగ్లీషు మీడియం హై స్కూల్ ప్రాగణంలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యాసంఘం ప్రెసిడెంట్ తేళ్ళ సుబ్బారావు యోగ దినోత్సవం ప్రాముఖ్యతను మరియు యోగ ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులందరికీ చాలా చక్కగా వర్ణించారు. అలాగే సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ మైలవరపు శివానంద కుమార్ యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో ఈ యోగ దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరి అదృష్టం అని, యోగ రోజు మన దిన చర్యలో భాగం కావలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ షేక్ గౌషల్ ఆజామ్ పాల్గొని యోగ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# యోగాను వారసత్వంగా అందిద్దాం మాజీ ఎమ్మెల్సీ



**మడకశిర, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** యోగాను వారసత్వంగా భావితరాలకు అందిద్దామని మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి అన్నారు. శనివారం మడకశిర పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ స్థానిక అధికారులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో గ్రామాల నుంచి రాజధాని వరకు దాదాపు రెండు కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ ఘనతను ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగా కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత దేశంలో ప్రాచీన కాలం నుంచి వస్తున్న యోగ కార్యక్రమ%శీ%ను రాబోవు తరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మానవుని యొక్క మేధస్సును పెంపొందించడానికి ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండాలంటే యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, జనసేన బిజెపి టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, పతాంజలి యోగ శిక్షణ సిబ్బంది విద్యార్థులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రొళ్ల మండల కన్వీనర్ గా ఈరన్న



**రొళ్ల, జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** రొళ్ల మండల టిడిపి కన్వీనర్ గా జిజి హట్టి గ్రామానికి చెందిన ఈరన్న ను నియమించినట్లు టిడిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈరన్న పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ మండల కార్యదర్శిగా కొనసాగుతూ వచ్చారు. పార్టీకి అందించిన ఆయన సేవలను గుర్తిస్తూ మండల అధ్యక్షునిగా నియామకం చేసింది. తన పదవికి సహకరించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి కు స్థానిక టిడిపి నేతలకు ఈరన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిలకలూరిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా డే వేడుకలు






**చిలకలూరిపేట జూన్ 22 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు జూన్ 21 శనివారం నాడు చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలోని ఎన్.అర్.టి.సెంటర్ రైతు బజార్ నందు మునిసిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్.మున్సిపల్ డి ఈ.అబ్దుల్ రహీం. హుస్సేన్ .యువత పుర ప్రముఖులు సీనియర్ సిటిజన్స్ యోగ ఔత్సాహికులతో పలు ఆసనాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు అందించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నేల రోజులుగా అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన యోగాంధ్ర ప్రదేశ్ కార్యక్రమం విజయవంతమైనదని అన్నారు. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని యోగా ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలియజేశారు.ప్రభుత్వ నిర్దేశానుశారం పట్టణంలో నెల రోజులు పాటు యోగాంధ్ర కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ పి.శ్రీ హరిబాబు మార్గ దర్శనం లో నిర్వహించినట్టు దీన్ని జయప్రదం చేసేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు కూటమి పార్టీల నాయకులకు.నాతోటి మున్సిపల్ కౌన్సిలర్లకు.యోగ శిక్షకులకు అధికారులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

అఖండ భూమి

ఆదివారం 22-06-2025

# ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ప్రక్రియ అనునిత్యం కావాలి







## జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న 9 లక్షల మంది

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల టౌన్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మానవ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా ప్రక్రియను అనునిత్యం భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విశాఖపట్నం నుంచి లైవ్ ద్వారా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి యోగాంధ్ర కార్యక్రమాన్ని వీక్షిస్తూ యోగా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు భారీ సంఖ్యలో దాదాపు 5500 మంది హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మే 21 నుండి ఈనెల 21 వరకు జిల్లా వ్యాప్తంగా యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టమన్నారు. జిల్లా వ్యాప్తంగా 5500 ప్రదేశాల్లో దాదాపు 9 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారని కలెక్టర్ తెలిపారు. పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయిన ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పతంజలి, రామచంద్ర మిషన్, యోగా చైతన్య మండలి తదితర సంస్థల నుండి యోగా శిక్షకులచే గ్రామ, మండల స్థాయిల్లో అనేకమందికి శిక్షణ ఇచ్చి యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరి చేత యోగాసనాల వేయించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ట్రైనర్ల బృందాలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ మున్సిపల్, మెడికల్ , ఆయుష్ శాఖలు గత నెల రోజుల నుండి యోగ విన్యాసాలలో అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు నిర్వహించే పనులు ఆన్లైన్లో నమోదు చేస్తూ ఎప్పటికపుడు ఫోటోలను అప్లోడ్ చేశారన్నారు. యోగా కార్యక్రమం పై జిల్లాస్థాయిలో వివిధ రకాల పోటీలను నిర్వహించామన్నారు. మన జిల్లాలో తయారుచేసిన వీడియోకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అలాగే బనగానపల్లి బృందం తయారుచేసిన స్క్రిప్టుకు రాష్ట్ర స్థాయిలో మూడవ బహుమతి వచ్చిందన్నారు. యోగాంధ్రపై ఆరు ఉత్తమ గేయాలను అప్లోడ్ చేశామన్నారు. యోగేంద్ర కార్యక్రమంలో విజయదుర్గ బృందం వారు భారత ప్రధానమంత్రి మనకి బాత్ కార్యక్రమంలో ప్రశంసా పత్రం అందుకున్నారన్నారు. అలాగే ఆజాద్ కి అమృత్ మహోత్సవంలో వారు రాసిన కవితకు ఆరు లక్షల బహుమతి అందుకున్నారన్నారు. ఎంతోమంది ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని "హెల్తీ - వెల్తీ" గా



చూడాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనను ప్రజలలోకి తీసుకెళ్లడానికి జిల్లా యంత్రాంగమంతా కృషి చేసిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాత్రికేయులు, మీడియా ప్రసార మాధ్యమాలు జిల్లా యంత్రాంగానికి ఎంతో సహకరించారని ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. లిఅనంతరం యోగా గురువులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, మునిసిపల్ కమిషనర్ శేషన్న, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డా. యశోధర, ఆర్డీఓ విశ్వనాథ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, యోగా గురువులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనండి



జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా







**నంద్యాల కలెక్టరేట్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ లోని పిచ్చి మొక్కలు, చెత్త చదరాన్ని తొలగించి మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జనవరి మాసం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాధించాలన్న సదుద్దేశంతో ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ థీమ్స్ తో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న తర్వాత "క్లీన్ మైండ్ క్లీన్ బాడీ" అనే థీమ్ తో పాటు రెగ్యులర్ థీమ్ అయిన నీరు-మీరు ద్వారా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 వేల ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందో ఆయా ప్రదేశాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు జరిగిన ప్రదేశాలలో ముమ్మర పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పరిశుభ్రం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో నంద్యాల జిల్లాను స్వచ్ఛమైన, ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి దోహద పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజల నుండి అధికారుల వరకు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం మార్కెట్ యాడ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ జెసిలు పాల్గొన్నారు

# ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ కోసం యోగాంధ్ర

## రాష్ట్రంలో అత్యధికంగా కర్నూలు జిల్లాలో 12.76 లక్షల మంది యోగాంధ్రలో రిజిస్ట్రేషన్

## జిల్లాలో విజయవంతంగా యోగాంధ్ర కార్యక్రమం

## ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు కలెక్టరేట్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు,యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా మరియు సంపన్నంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం అన్నారు..అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ముందుగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందన్నారు.. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మన రాష్ట్రం ఒక రికార్డును సృష్టించిందన్నారు...రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల 39 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే అందులో అత్యధికంగా కర్నూలు జిల్లా నుండి 12 లక్షల 76 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయగలిగామన్నారు..నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.దాదాపుగా 5 వేల 287 వెన్యూ లలో శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు.. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో యోగా కు సంబంధించిన పోటీలు నిర్వహించామని, జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో కూడా పోటీలలో పాల్గొన్నారని, పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.. థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జూన్ 17 వ తేదీ కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో 5 వేల మందితో ఇదే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు... అదే విధంగా 3 పర్యాటక ప్రదేశాలలో కూడా 2 వేల 300 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు.. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి జాయింట్ కలెక్టర్ వరకు అందరూ నెల రోజుల పాటు కృషి చేశారని, కలెక్టర్ ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలిపారు. అలాగే యోగా మాస్టర్లు కూడా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేశారని కలెక్టర్ అభినందించారు.. యోగాను ఆపకుండా, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క పౌరుడు సర్టిఫికెట్ ను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు,మహిళలు, అధికారులు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలెక్టర్ అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి మొక్కలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,విద్యాసంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాల గంగాధర్ తిలక్ స్టేడియంలో నిర్వహించబడిన "మైత్రి యోగా కేంద్రం ఆధ్వర్యంలో" నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మైత్రియోగ కేంద్రం స్థాపించి సుమారుగా 21 సంవత్సరాలుగా ప్రజలందరికీ నిస్వార్థంగా యోగ సాధన నేర్పిస్తున్న గురువు ముప్పిడి రమేష్ కి బీజేపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ శాలువాతో సన్మానించడం జరిగింది వారితో పాటు ఈ కార్యక్రమంలో అంతర్ జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తిలక్ స్టేడియంలో మైత్రి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా యోగా సాధకులతో కలిసి యోగా సాధన చేశారు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కునిరాజుల అరవింద్,తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, పట్టణఉపాధ్యక్షులు బసబోయిన యుగేందర్,సల్లం సుమలత,సీనియర్ నాయకులు గంపల చంద్రమౌళి,ఏల్పుల రాజయ్య, జీధుల రాములు,కార్యకర్తలు ఎర్రోజు శ్రీనివాస్,షేక్ గౌస్ బాబా తదితరులు పాల్గొన్నారు...

# పర్మిట్ రూమ్ లో బీరు సీసాతో ఒకరిపై హత్యాయత్నం

## -యాజమానులు, సిబ్బంది దాడి చేశారని రాజు ఆరోపణ..

## -పోలీసులకు.. ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ వెంకటేశ్వర వైన్స్ పర్మిట్ రూంలో శుక్రవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కోటార్మూర్ కు చెందన పూసవర్ల మదిమనేని రాజు శుక్రవారం రాత్రి 9:40 గంటలకు పెర్కిట్ లోని వెంకటేశ్వర వైన్స్ లో బీర్లు కొని పర్మిట్ రూమ్ లోకి త్రాగడానికి వెళ్లారు. గ్లాసులు కావాలని వర్కర్స్ కు అడిగారు. టైం అయిపోయింది గ్లాసులు లేవు, ఇక్కడ త్రాగడానికి లేదు అని చెప్పడంతో బాధితుడు రాజు ఇంకా 20 నిమిషాల టైం ఉందని పది నిమిషాల్లో వెళ్ళిపోతామని చెప్పిన వర్కర్స్ వినిపించుకోకుండా దుర్భాషలాడారని దీంతో ఇరువురి మధ్య మాటలు జరగగా వర్కర్స్ యాజమానులు ప్రవీణ్ గౌడ్, గంగులీలు కలిసి బీరు సీసాతో తలపై కొట్టి హత్య చేసేందుకు యత్నించారని బాధితుడు ఆరోపించాడు. తలకు బలమైన గాయం కావడంతో రక్తం కారుతున్న అలాగే వెళ్లి ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపాడు. ప్రభుత్వాసుపత్రిలో తలకు ఆరు కుట్లు వేసి చికిత్స చేశారని, డాక్టర్లు ఇచ్చిన మెడికల్ సర్టిఫికెట్ పోలీసులకు అందజేశామన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ అద్వర్యం లో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘనంగా నివాళి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి బాన్సువాడ మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబెర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జయ శంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో బోడ చందర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా,చాకలి మహేష్,గాండ్ల కృష్ణ,శివ సూరి,మన్నే అనిల్, షేక్ గౌస్, మౌలా,సమీర్,సంజయ్,జావీద్,హన్మాండ్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న ఎల్లారెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 24న ఎల్లారెడ్డికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానునట్లు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా శనివారం విలేకరులతో తెలిపారు. ఎల్లారెడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ ను మంత్రి, ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అన్నారు. ప్రారంభనికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అన్ని హంగులతో పూర్తి చేసుకున్న నూతన బస్టాండ్ ని ప్రారంభినుండడం సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనడానికి ఇలాంటి అభివృద్ధి పనులే నిదర్శనం అని తెలిపారు. నూతన బస్టాండ్ ప్రారంభ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని కోరారు.

# మాదకద్రవ్యాల వినియోగ నివారణపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

## మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి, వారికి డాక్టర్ల ద్వారా సూచనలు, సలహాలు ఇప్పిటచడం జరిగింది

### జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐపిఎస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం (జూన్ 26, 2025)ను పురస్కరించుకుని, కామారెడ్డి జిల్లాలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు జూన్ 20 నుండి 26 తేదీల వరకు విస్తృతంగా కొనసాగుతున్నాయి. శనివారం రోజున (జూన్ 21), జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర %ఖూా% ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో, మాదకద్రవ్యాలు వాడుతున్న వారిని గుర్తించి, వారిని డాక్టర్ల వద్దకు తీసుకెళ్లి, మాదకద్రవ్యాలు ఎలా మానవాళికి హానికరంగా మారుతున్నాయో వివరించి, వాటి అలవాటు నుంచి విముక్తి పొందేందుకు అవసరమైన సలహాలు, సూచనలు, మార్గదర్శకాలు అందించడమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, బాధితులను తిరిగి ఆరోగ్యవంతులుగా మార్చడమే ఈ అవగాహన కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం అని ఎస్పీయం. రాజేష్ చంద్ర %ఖూా% తెలిపారు.

## వెల్దుర్తిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర.. జాతీయ యోగ డే






**వెల్దుర్తి / కర్నూలు జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి మండల అభివృద్ధి అధికారి ఆవరణంలో స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తే మన దేశం స్వర్ణాంధ్ర దేశంగా మారుతుంది అన్నారు. అదేవిధంగా స్వచ్ఛతను పాటిస్తే ప్రతి ఒక్కరు రోగాల బారి నుండి కాపాడుకోవచ్చని అన్నారు. అదేవిధంగా 11వ యోగ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, రాజకీయ నాయకులు ఉమ్మడిగా 7 గంటల నుండి 8 గంటల వరకు యోగ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, మండల అభివృద్ధి అధికారిని సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ కిషోర్, మండల అగ్రికల్చర్ అధికారి అక్బర్ బాషా, మేజర్ గ్రామపంచాయతీ ఈవో లక్ష్మీ నాథ్, వెల్దుర్తి ఏ పి ఓ శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## రత్న పల్లెలో అంతర్జాతీయ 11వ యోగ డే








**వెల్దుర్తి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని సత్తనపల్లి గ్రామంలో అంతర్జాతీయ 11వ యోగ డే ఘనంగా నిర్వహించారు. ఈ యోగ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈసీ పృద్వి హాజరయ్యారు. యోగ కార్యక్రమం టిడిపి యువ నాయకులు ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామం ప్రజలు హాజరై ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పలు రకాల యోగాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. యోగ చేయడం వలన ప్రతి మనిషికి రోగము ఉండదు భయము ఉండదు అన్నట్టుగా మనోధైర్యాన్ని కల్పిస్తుందని తెలిపారు. యోగ అన్నది ప్రతి మనిషికి జీవితంలో ఒక భాగం కావాలని తెలిపారు. యోగా చేయడం వలన శారీరక దృఢత్వం ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ మధు డిజిటల్ అసిస్టెంట్ అశోక్ గ్రామ చౌక దుకాణదారుడు నగేష్ యాదవ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




**కర్నూలు కార్పొరేషన్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** నగరంలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆనందం థియేటర్ సమీపంలోని హంద్రీ ఒడ్డున నూతన పాకెట్ పార్కులో మొక్కలు నాటారు. అలాగే 500 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ఒక్కో అంశం మీద ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో ప్రణాళిక రూపొందించుకుని మొక్కలు నాటుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### యోగ చేయడం వలన భయము

## ఉండదు రోగము ఉండదు జ్ఞానేశ్వరుడు






**వెల్దుర్తి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు శనివారం 11వ యోగ డే సందర్భంగా కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నందు అధికారులతో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మాజీ ఎంపీపీ, టిడిపి నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ యోగ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి స్కూలు, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో మేజర్ గ్రామపంచాయతీ అధికారి లక్ష్మీ నాథ్ కలిసి యోగ చేసి అవగాహన కల్పించడం జరిగింది. ఈ యోగా కార్యక్రమాన్ని వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాల హెూమియోపతి వైద్య అధికారిని డాక్టర్ భారతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు రకాలైన హాసనాలను వేయించి ఆరోగ్యపరమైన విన్యాసాలను చేయించారు. యోగ కార్యక్రమం చేయడం వలన ప్రజలకు విద్యార్థులకు అవగాహనతో పాటు ఆరోగ్యం కూడా పెంపొందించుకోవచ్చు అన్నారు. యోగ చేయడం వలన రోగాల ధరిన చేరవని అన్నారు. యోగవలన ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు విద్యార్థినీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం మీ అకౌంట్లో పడలేదా... ఇలా చేయండి తాసిల్దార్



**వెల్దుర్తి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పథకాలకు జాయింట్ ఎల్పిఎం ఉన్నందువలన తల్లికి వందనం పడడం లేదని వెల్దుర్తి మండల తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ తెలిపారు. పొలము ఉన్న రైతులకు జాయింట్ ఎల్పిఎం ఏ పొలానికి అయితే ఉంటుందో వారు మాత్రం సచివాలయం నందు డిజిటల్ అసిస్టెంట్ దగ్గర రూ. 50/- రూపాయలు చలానా కట్టి ఆ చలానాను సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలోని విఆర్ఓ కు అప్పగించాలని తెలిపారు. రైతులు కలిగి వందనం పథకం ద్వారా ఇబ్బందులకు అవుతున్నారన్న నెపంతోనే రాష్ట్ర ప్రభుత్వం చలానా కట్టించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుందని తాసిల్దార్ తెలిపారు. ఈనెల 30వ తేదీ తారీకు లోపల ప్రతి ఒక్కరు చలానా కట్టి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించాలని తెలిపారు. చలానా కట్టని పక్షంలో తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలలో డబ్బులు పడవని తెలిపారు.

## పార్కు స్థలాన్ని ఖాళీ చేయాలి

అర్హతలు బట్టి ఇళ్ళులు మంజూరు చేస్తాం

అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని పరిశీలించిన జేసీ బి.నవ్య




**కర్నూలు కార్పొరేషన్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** కల్లూరు అర్బన్ 19వ వార్డు నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ యల్.పి. నెంబర్ 116/89 లో అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, ఆర్డీవో సందీప్‌లు శనివారం పరిశీలించారు. పార్కు స్థలంలో నివాసముంటున్న వారితో మాట్లాడి, వారి సమస్యలు విన్నారు. పార్కు స్థలంలో నివాసాలు ఏర్పాటు చేయడం కోర్టు ఆదేశాలకు విరుద్ధమని, ఖాళీ చేయాలని వివరించారు. అక్కడ ఉన్న ప్రజల అభ్యర్థన మేరకు గృహాల కోసం దరఖాస్తు చేసుకుంటే అర్హతలు బట్టి మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్యాక్రాంతమైన పార్కు స్థలాలయందు ప్రస్తుతం ఉన్న స్థితి గతులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, వి.ఆర్.ఓలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ విచారణ.. కలెక్టర్



**కర్నూలు రూరల్ జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని దూపాడు గ్రామస్థులు అయిన చంద్ర శేఖర్ దూపాడు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.139 లో ఆక్రమణలు జరిగినవి అన్న ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టరు నియమించిన విచారణ కమిటీ సభ్యులు అయిన శ్రీయుత జాయింట్ కలెక్టరు, రెవిన్యూ డివిజినల్ అధికారి, కర్నూలు వారు, జిల్లా సర్వే అధికారి, కల్లూరు మండల తహశీల్దారు కలిసి సంయుక్తముగా పరిశీలించడం జరిగింది. సదరు కమిటీ తనిఖీలో విస్తీర్ణం ఎ.8.00 సెంట్ల భూమి ఆక్రమణకు గురైనట్లు విచారణలో తేలినది. సదరు స్థలములో "ప్రభుత్వ భూమిలో అక్రమముగా ప్రవేశించిన వారు శిక్షార్హులు " అనే బోర్డును ఉంచవలెను అనిఆదేశించి యున్నారు.

## జూన్ 23 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...




**కర్నూలు ప్రతినిధి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** జూన్ 23 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ

## కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





**నంద్యాల ప్రతినిధి జూన్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములై పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం సాయంత్ర సమయంలో కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లు పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మాసం యోగాంధ్ర కార్యక్రమాలతో పాటు "క్లీన్ మైండ్ క్లీన్ బాడీ" అనే థీమ్, నీరు–మీరు ద్వారా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం డిఆర్ఓ రామునాయక్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్ లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది...పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## తేనెలో ఉల్లిపాయలను నానబెట్టి తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..!

కూరలు చేసేందుకు మనం రోజూ ఉల్లిపాయలను ఉపయోగిస్తామన్న సంగతి తెలిసిందే. ఉల్లిపాయలు లేకుండా మనం అసలు ఏ కూరలను పూర్తి చేయలేము. ప్రతి కూర లేదా వంటకంలోనూ ఉల్లి కచ్చితంగా ఉంటుంది. ఉల్లిపాయల్లోనూ అనేక రకాలు ఉంటాయి. అయితే సైజులో కాస్త చిన్నగా ఉన్న ఉల్లిపాయలను తీసుకోవాలి. వీటిని ఒక సీసాలో వేసి ఇవి మునిగేంత వరకు తేనె పోయాలి. ఇలా ఉల్లిపాయలను తేనెలో ఒక రోజంతా నానబెట్టాలి. తరువాత వాటిని ఫ్రిజ్‌లో నిల్వ చేసి రోజుకు ఒకటి చొప్పున ఉదయం పరగడుపునే తింటుండాలి. ఒకసారి ఇలా మిశ్రమాన్ని తయారు చేసి పెట్టుకుని వారం రోజుల వరకు తినవచ్చు. కానీ ఫ్రిజ్‌లో నిల్వ చేసి తినాలి. లేదంటే ఉల్లిపాయలు పాడవుతాయి. అయితే ఇలా తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలను తినడాన్ని కొన్ని వర్గాలకు చెందిన సంప్రదాయ వైద్య విధానంలో పాటిస్తారు. ఈ క్రమంలోనే ఇలా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు.



### దయాబెటిస్ అదుపులో..

తేనెలో నానబెట్టిన ఉల్లిపాయల్లో సల్ఫర్ సమ్మేళనాల శాతం పెరుగుతుంది. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఉల్లిపాయల్లో క్వర్సెటిన్ అనబడే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేయడంతోపాటు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. ఈ మిశ్రమంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే క్రోమియం షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. శరీరం ఇన్సులిన్‌ను ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాల వల్ల రోగాలు తగ్గుతాయి. ముఖ్యంగా ఇన్ ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు.

### క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా..

ఈ మిశ్రమంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. తేనెలో నానబెట్టిన ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించవచ్చు. దీంతో కణాలకు నష్టం జరగకుండా అడ్డుకోవచ్చు. దీని కారణంగా గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా ఉంటాయి. ఈ మిశ్రమాన్ని తింటుంటే సహజసిద్ధమైన డిమల్సెంట్‌గా పనిచేస్తుంది. అంటే దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తుందన్నమాట. గొంతులో గరగర, గొంతు నొప్పి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ ఉల్లిపాయలు జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. దీంతో జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### సీజనల్ వ్యాధులకు చెక్..

తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలను తింటుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా కొందరికి దగ్గు, జలుబు, జ్వరం తరచూ వస్తుంటాయి. అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా కోలుకుంటారు. రోగాలు త్వరగా తగ్గుతాయి. గాయాలు, పుండ్లు సైతం త్వరగా మానిపోతాయి. ఈ మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. షుగర్ అధికంగా ఉన్నవారు ఇలా తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ తగ్గిపోతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. పలు క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఇలా తేనెలో నానబెట్టిన ఉల్లిపాయ మిశ్రమం మనకు అనేక రకాలుగా పనిచేస్తుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559